# తానా పత్రిక

© sri@luri

## Telugu Association of North America

❖ Volume - 33 ❖ Issue - 6 ❖ September 2026




OWN AN
AWARD-WINNING FRANCHISE
bestbrains LEARNING CENTERS
NOW ENROLLING!
bestbrains 123-456-0000
bestbrains 123-456-0000
FREE Placement Test
Certified Teachers
Real Classroom Teaching
Non-Repetitive Curriculum
ENGLISH
MATH
CODING
ABACUS
Entrepreneur FRANCHISE 500 2023 TOP LOW-COST FRANCHISE
Entrepreneur 45TH ANNUAL FRANCHISE 500 TOP LOW-COST 2024
Entrepreneur FRANCHISE 500 TOP LOW-COST FRANCHISE 2022
With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.
bestbrains LEARNING CENTERS

Volume-33 Issue-6
September 2026

*****

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

*****

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**
**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*
**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

*President*
**Naren Kodali**
703-371-5029; president@tana.org

*Executive Vice President*
**Srinivas Lavu**
(770) 329-5642; evp@tana.org

*Immediate Past President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; pastpresident@tana.org

*Secretary*
**Sunil Pantra**
(248) 469-2349; secretary@tana.org

*Treasurer*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; treasurer@tana.oerg

*Joint Secretary*
**Lokesh Konidala**
(469) 585-9064; jointsecretary@tana.org

*Joint Treasurer*
**Rajesh Yarlagadda**
(919) 523-3028; jointtreasurer@tana.org

*Community Services Coordinator*
**Sai Bollineni**
(551) 689-1841; communityservice@tana.org

*Cultural Services Coordinator*
**Saisudha Paladugu**
(703) 282-7308; culturalservice@tana.org

*Women Services Coordinator*
**Sohini Ayinala**
(678) 720-8423; women@tana.org

*Special Projects Coordinator*
**Nagamalleswara Panchumarthy**
(60) 372-41437; specialprojects@tana.org

*International Coordinator*
**Krishna Prasad Sompally**
(617) 515-5149; internationalcoordinator@tana.org

*Sports Coordinator*
**Siva Linga Prasad Chava**
(240) 821-4255; sportscoordinator@tana.org

*Health Services Coordinator*
**Madhuri Yeluri**
980-322-5177; healthservices@tana.org

*Benefits Coordinator*
**Venkateswara Rao Singu**
(314) 680-8649; benefitscoordinator@tana.org

*Media Coordinator*
**Paramesh Devineni**
(860) 593-798; mediacoordinator@tana.org

*NRI Students Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
(630)776 -9394; NRIstudentscoordinator@tana.org

*Social Welfare Coordinator*
**Suneel Devarapalli**
(404) 536-1183; socialwelfarecoordinator@tana.org

*Youth Coordinator*
**Srinivasa Rao Cherukuri**
(732) 331-4082; youthcoordinator@tana.org

*Education Coordinator*
**Venkata Rao Adusumalli**
(650) 440-2670; educationcoordinator@tana.org

*Regional Coordinators*
**Sudheer Chand Narepalepu -** New Jersey
**Srinivas Bharthavarapu -** New York
**Phani Kantheti -** Mid Atlantic
**Sudheer Kommi -** Capital
**Ravi Chandra Vadlamudi -** Appalachian
**Ramprasad Chilukuri -** North
**Pradeep Kumar Chandanam -** Ohio Valley
**Ravi Kumar Potla -** South Central
**Satish Kotapati -** DFW
**Hemakumar Gotti -** Southern California
**Mounika Manikonda -** New England
**Shekar Kollu -** Southeast
**Rama Krishna Vankina -** North Central
**Sudheer Unnam -** North West
**Sriram Sunkari -** North West




ముఖచిత్రం:
వరంగల్‌లో కొలువైన పూరీ జగన్నాథ అవతారంలో వినాయకుడు
ఫోటో: శ్రీ అట్లూరి

దుబ్బాకలో ఉచిత క్యాన్సర్ శిబిరం
16





తానా బ్యాక్‌పాక్‌ల విరాళం
20-27

తానా-తామా ఆధ్వర్యంలో యోగ తరగతులు
36





మహిళల కోసం తానా దేశీ డాన్స్ వర్కవుట్
28

మిడ్ అట్లాంటిక్ విల్ అండ్ ట్రస్ట్ డ్రైవ్
40



## ఇంకా...

TANA Foundation Donation Form ... 06
సంపాదకీయం ... 07
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
తానా బ్యాక్‌పాక్‌ల వితరణ
న్యూ ఇంగ్లాండ్‌లో... ... 20
మిన్నియాపోలీస్‌లో... ... 22
ఒహాయోవ్యాలీ, క్లీవ్‌లాండ్‌లో... ... 24
మేరీల్యాండ్‌లో... ... 26
తానా-పాఠశాల తరగతులు ప్రారంభం ... 32
మిడ్ అట్లాంటిక్ అడాప్ట్-ఎ- హైవే ... 34
తానా - పాఠశాల ఉపాధ్యాయ దినోత్సవ వేడుక ... 38
తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ... 42
వంశీ పాలమారిన జ్ఞాపకాలు
బ్రాహ్మణరెడ్డిగారి మేడలో భజన సంఘం ... 44
జ్ఞాపకాలు
హేష! ఘోష! శోష!!!
- ఎ. జగన్నాథ శర్మ ... 52
కథ
క్షమ
- శ్రీసుధ మోదుగు ... 54
సినిమా -
వివాదం లేదా పరాజయం
ఇక వీళ్లతో ఏంటి ఉపయోగం?
- శ్రీ అట్లూరి & జలపతి ... 61



KIRTILALS
Timeless craftsmanship.
A legacy that shines through generations
Visit our NJ Lounge at:
1000 Woodbridge Center Dr, Suite 100, Woodbridge, NJ 07095.
For any questions, please call 908-244-3300
www.kirtilals.com /kirtilalsonline
Scan to explore

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________________

Email Address:________________________________ Phone:_____________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: _______________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to foundation.chairman@tana.org***



## సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకు, సభ్యులకు వినాయకచవితి, దసరా పండుగ శుభాకాంక్షలు. ఈ వినాయకచవితితో మొదలైన తెలుగు పండుగల పరంపర సంక్రాంతి వరకు కొనసాగుతూనే ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఒకరకంగా ఇది పండుగల సీజన్. ఒకప్పుడు పండుగలు వేరు, ఇప్పుడు వేరు. ఆప్యాయతలు వెల్లివిరిసి, ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకునే ఆనవాయితీ, సంప్రదాయం నెమ్మదిగా కుచించుకుపోయి, దాని స్థానంలో ఒక కొత్త సంస్కృతి చోటు చేసుకుంటోంది. ఈ కొత్త సంస్కృతి ప్రధానంగా డబ్బు చుట్టూ తిరుగుతోంది. బహుశా ఇది ఈ కాలపు స్వభావం కూడా కావచ్చు. ఏదేమయినా మనుషుల మధ్య, కుటుంబాల మధ్య, సమూహాల మధ్య, మతాల మధ్య ఆప్యాయతలు వెల్లివిరియాలని ఆశించడం అత్యాశ కాదు.

అమెరికాలో ఎన్నికల హడావుడి మొదలయింది. ప్రజల కష్టాలకు, వెసులుబాట్లకు, ఆనందాలకు రాజకీయ కార్యాచరణతో సంబంధం ఉండటం సాధారణ విషయమే. ప్రపంచంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఆయా దేశాల ప్రజలు భవిష్యత్తు ఆశా జనకంగా ఉంటుందని ఆశించి ఓటు వేస్తారనడంలో సందేహంలేదు. ఇవి నేరుగా ప్రత్యక్ష ఎన్నికలు కాకపోయినప్పటికీ ప్రస్తుతం అమెరికాలో ఉన్న పరిస్థితుల రీత్యా ఈ ఎన్నికలు అత్యంత కీలకమైనవి. కాబట్టి తెలుగువారు తమ ఉనికిని నిలబెట్టుకునే స్థాయిలో ఈ ఎన్నికల్లో పాల్గొంటారని ఆశిద్దాం.

తానాపత్రికను ప్రణాళికాబద్ధంగా త్వరగా తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. అందుకు మీ అందరి సహకారం ఆశిస్తున్నాము.



# TANA EXECUTIVE COMMITTEE - 2025-2027



**Naren Kodali**
*President*



**Srinivas Lavu**
*Executive Vice President*



**Niranjan Srungavarapu**
*Past President*



**Dr. Prasad Nalluri**
*Foundation Chairman*



**Sunil Pantra**
*Secretary*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*



**Lokesh Konidala**
*Joint Secretary*



**Rajesh Yarlagadda**
*Joint Treasurer*



**Sai Bollineni**
*Community Service Coordinator*



**Saisudha Paladugu**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Special Projects Coordinator*



**Krishna Prasad Sompally**
*International Coordinator*



**Sivalinga Prasad Chava**
*Sports Coordinator*



**Madhuri Yeluri**
*Health Services Coordinator*



**Venkateswara Rao Singu**
*Benefits Coordinator*



**Paramesh Devineni**
*Media Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*NRI Students Coordinator*



**Suneel Devarapalli**
*Social Welfare Coordinator*



**Srinivasa Rao Cherukuri**
*Youth Coordinator*



**Venkata Rao Adusumalli**
*Education Coordinator*

# REGIONAL COORDINATORS



**Sudheer Chand Narepalepu**
*New Jersey*



**Srinivas Bharthavarapu**
*New York*



**Phani Kantheti**
*Mid Atlantic*



**Sudheer Kommi**
*Capital*



**Ravi Chandra Vadlamudi**
*Appalachian*



**Ramprasad Chilukuri**
*North*



**Pradeep Kumar Chandanam**
*Ohio Valley*



**Ravi Kumar Potla**
*South Central*



**Satish Kotapati**
*DFW*



**Hemakumar Gotti**
*Southern California*



**Mounika Manikonda**
*New England*



**Shekar Kollu**
*South East*



**Ramakrishna Vankina**
*North Central*



**Sudheer Unnam**
*North West*



**Sriram Sunkari**
*North West*

# TANA BOARD OF DIRECTORS - 2025-2027



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Anil. C. Uppalapati**
*Director*



**Bharath Maddineni**
*Director*



**Janardhan Nimmalapudi**
*Director*



**Venkat Koganti**
*Director*



**Naren Kodali**
*President*
*Ex Officio Member*



**Niranjan Srungavarapu**
*Past President, EC*
*Ex Officio Member*



**Srinivas Lavu**
*Executive Vice President, EC*
*Ex-Officio Member*



**Sunil Pantra**
*Secretary*
*Ex Officio Member*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*
*Ex Officio Member*



**Dr. Prasad Nalluri**
*Chairman*
*Ex-Officio Member*



**Bhakta Balla**
*Secretary, Ex-Officio*
*Member*



**Srinivasa Oruganti**
*Treasurer*
*Ex-Officio Member*

# TANA FOUNDATION 2025-2027



**Dr. Prasad Nalluri**
*Chairman*



**Bhakta Balla**
*Secretary*



**Srinivasa Oruganti**
*Treasurer*



**Naren Kodali**
*President (Ex-Officio)*



**Srinivasa Kukatla**
*Foundation Trustee*



**Raja Surapaneni**
*Foundation Trustee*



**Srinivas Yenduri**
*Foundation Trustee*



**Ramakrishna Chowdary Allu**
*Foundation Trustee*



**Suresh Puttagunta**
*Foundation Trustee*



**Sridhar Gottipati**
*Foundation Trustee*



**Srinivas Chand Gorrepati**
*Foundation Trustee*



**Sreekanth Doddapaneni**
*Foundation Trustee*



**Kiran Duggirala**
*Foundation Trustee*



**Trilok Kantheti**
*Foundation Trustee*



**Sateesh Kommana**
*Foundation Trustee*



**Tagore Mallineni**
*Foundation Trustee*



**Devendra R Lavu**
*Foundation Trustee*



**Satish Meka**
*Foundation Trustee*



**Madhukara B. Yarlagadda**
*Foundation Trustee*

# రైతు కోసం తానా

విత్తనం మొలకెత్తాలి...

చేనులో కలుపు పీకాలి...

పంటకు పట్టిన చీడను వదిలించాలి...

అకాల వర్షాలను తట్టుకోవాలి...

ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...

సమాజానికి ఆహారం పెట్టాలి...

తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ

కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న

రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.

రండి...

'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...

కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా



SCAN FOR DONATION

**SUPPORT FARMERS WITH COST-EFFECTIVE, EASY-TO-USE LIGHTWEIGHT SPRAYERS AND PROTECTIVE KITS THAT ENHANCE CROP PRODUCTIVITY AND ENSURE THEIR HEALTH AND SAFETY.**



**PER EACH POWER SPRAYER WITH PROTECTIVE KIT $100**




**Donate: https://tana.org/donation/tana/80**

**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము
## TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం
# తానా
# TARPAULINS



SCAN FOR DONATION

**PER EACH TARPAULIN: $25**



"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."



**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America

# పాఠశాల

మన తెలుగు.. మన పిల్లల కోసం...

## దేశ భాషలందు - తెలుగు లెస్స...

# మన తెలుగు మన పిల్లల కోసం

# 2026-27 సంవత్సరానికి

## అడ్మిషన్లు జరుగుచున్నవి.

- తెలుగు పలుకు Level 1
- తెలుగు అడుగు Level 2
- తెలుగు పరుగు Level 3
- తెలుగు వెలుగు Level 4

**paatasala@tana.org**

For Registrations please use the link below
https://paatasala.tana.org/registration

| NAREN KODALI<br>President | SRINIVAS LAVU<br>EVP | BHANU MAGULURI<br>PAATASALA - CHAIR |
|---|---|---|
| PRASAD MANGINA<br>+1-408-499-6530 | RAO YALAMANCHILI<br>+1 (203) 815-7627 | RAJANI MARAM<br>+1 (301) 537-5001 |
| SRINIVASULU PANUGANTI<br>+1 (732) 925-9341 | SUNEEL DEVARAPALLI<br>+1 404-536-1183 | K. SEKHAR CHANDRA<br>+91 9030549211 |

# దుబ్బాకలో తానా ఫౌండేషన్ ఉచిత క్యాన్సర్ శిబిరం



గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో తానా ఫౌండేషన్ ప్రధాన సమన్వయకర్తగా దుబ్బాక పట్టణంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించింది. దివ్య సుగూర్, అనీష్ సుందర్, సుందర్ గోపినాథ్ ఈ శిబిరానికి ఆర్థిక సహకారం అందించగా, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వైద్య సేవలను అందించింది. గాడిపల్లి ఫౌండేషన్ స్థానికంగా సహకరించింది. ఈ కార్యక్రమాన్ని తానా న్యూజెర్సీ కోఆర్డినేటర్ సుధీర్ నరేపలుపు, తానా కోశాధికారి రాజా కసుకుర్తి, తానా ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేక సమన్వయం చేశారు. వర్ష నరేపలుపు వాలంటీర్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించి స్వచ్ఛంద సేవకులను సమన్వయం చేశారు. వివిధ సంస్థలు, వైద్యబృందాలు, స్థానిక ప్రతినిధులను సమన్వయం చేస్తూ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో వీరంతా కీలకపాత్ర పోషించారు. ఈ వైద్య శిబిరానికి దుబ్బాక పట్టణంతో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అనుభవజ్ఞులైన వైద్యులు, వైద్య సిబ్బంది క్యాన్సర్‌కు సంబంధించిన ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ లక్షణాలు, వ్యాధిని ప్రారంభదశలోనే గుర్తించాల్సిన ఆవశ్యకత, తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.




ఈ సందర్భంగా గాడిపల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ పేద ప్రజలకు సేవ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. క్యాన్సర్‌ను ప్రారంభదశలో గుర్తిస్తే మెరుగైన









చికిత్స పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో గాడిపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పేద ప్రజలకు ఆర్థిక లేదా ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని, వారికి సాధ్యమైనంత సహాయం అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. తానా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ప్రసాద్ నల్లూరి, తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి తోడ్పడే కార్యక్రమాలకు తానా ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.

గతంలో మాదిరిగానే భవిష్యత్తులోనూ గ్రామీణ సమాజాలకు ప్రయోజనం చేకూర్చే మరిన్ని వైద్య, ఆరోగ్య అవగాహన మరియు సేవా కార్యక్రమాలను చేపడతామని వెల్లడించారు. శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించడంపై నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన అనీష్ సుందర్, దివ్య సుగూర్, సుందర్ గోపినాథ్, వైద్య సేవలు అందించిన గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, స్థానికంగా సహకరించిన గాడిపల్లి ఫౌండేషన్, వైద్యులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు మరియు స్థానిక ప్రజలకు తానా నాయకత్వం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ❁



Brilliant Springs

# Skills today

## Confidence tomorrow

**Learning at Brilliant Springs is interactive, engaging, and practical.**




### Focus

- Coding
- Mental Math
- Maths (School)
- Science

Small class sizes

**Big results!**

**Contact us today**

info@brilliantsprings.com

www.brilliantsprings.com




# TANA BACKPACK PROGRAMS



# చిన్నారుల్లో సంతోషం నింపిన తానా న్యూ ఇంగ్లాండ్ బ్యాక్ ప్యాక్ కార్యక్రమం

అవసరం ఉన్న చోట తానా ఉంటుంది. ఈ సేవా దృక్పథమే స్థానిక సమాజంలో అర్థవంతమైన మార్పును తీసుకురావడంలో తానా న్యూ ఇంగ్లాండ్ విభాగానికి నిరంతరం మార్గనిర్దేశం చేస్తోంది. తానా ప్రత్యేక సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా, అవసరంలో ఉన్న పిల్లలు మరియు కుటుంబాలకు అండగా నిలిచేందుకు తానా న్యూ ఇంగ్లాండ్ విభాగం 'బ్యాక్–టు–స్కూల్ బ్యాక్‌ప్యాక్ విరాళాల కార్యక్రమాన్ని' (Back-to-School Backpack Donation Drive) నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా, గ్రేటర్ బోస్టన్ ప్రాంతంలోని ఆరు స్థానిక పాఠశాలలకు సుమారు 200 పాఠశాల బ్యాక్‌ప్యాక్‌లను విరాళంగా అందించారు. దీనివల్ల విద్యార్థులు తమ అభ్యాసానికి, ఎదుగుదలకు మరియు విజయానికి అవసరమైన వస్తువులతో కొత్త విద్యా సంవత్సరాన్ని ప్రారంభించే అవకాశం కలిగింది.






ఈ కార్యక్రమం తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి పర్యవేక్షణలో, కమ్యూనిటీ కోఆర్డినేటర్ సాయి బొల్లినేని సహకారంతో తానా న్యూ ఇంగ్లాండ్ ప్రాంతీయ కోఆర్డినేటర్ మౌనిక మానికొండ మరియు ఆమె అంకిత భావం కలిగిన బృందం నాయకత్వంలో నిర్వహించబడింది.

ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ, ప్రాంతీయ కోఆర్డినేటర్ మౌనిక మానికొండ ఇలా అన్నారు: తాము సేవలందిస్తున్న సమాజానికి తిరిగి ఏదైనా చేయాలనే తానా నిబద్ధతలో ఇటువంటి కార్యక్రమాలు కీలకం. అవసరంలో ఉన్న పిల్లలకు అండగా నిలవడం మరియు వారు ఆత్మవిశ్వాసంతో విద్యా




సంవత్సరాన్ని ప్రారంభించేలా సహాయపడటం తనకు మరియు తన బృందానికి అపారమైన ఆనందాన్ని, సంతృప్తిని ఇస్తుందని ఆమె పేర్కొన్నారు.

ఈ బ్యాక్‌ప్యాక్ విరాళాల కార్యక్రమం తానా యొక్క విస్తృత సామాజిక సేవా దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది- అదేమిటంటే స్థానిక అవసరాలను గుర్తించడం, స్వచ్ఛంద సేవకులను ఏకం చేయడం మరియు సమాజంలోని కుటుంబాలు మరియు పిల్లలకు అర్థవంతమైన మద్దతును అందించడం.

ఈ కార్యక్రమంలో త్రిభువన్ పారుపల్లి, శ్రీనివాస్ ఎండూరి,కృష్ణప్రసాద్ సోంపల్లి కూడా పాల్గొన్నారు; దాతల మద్దతు స్వచ్ఛంద సేవకులను, నిర్వాహకులను ఎంతో ప్రోత్సహించాయి. తానా న్యూ ఇంగ్లాండ్ విభాగం ఇటువంటి కార్యక్రమాలను కొనసాగించడానికి మరియు సమాజంలో సానుకూల ప్రభావాన్ని చూపడానికి కట్టుబడి ఉంది.





# మిన్నియాపోలిస్‌లో తానా బ్యాక్ ప్యాక్




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఏభై సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా అమెరికాలోని మినోటా రాష్ట్రం మిన్నియాపోలిస్ బెతూన్ ఎలిమెంటరీ స్కూల్లో 2026-2027 విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని తానా నార్త్ సెంట్రల్ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాక్ ప్యాక్స్ పంపిణీ చేశారు. 'Giving back to the Community' అనే నినాదంతో తానా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. సుమారు 150 మంది విద్యార్థులకు తానా నార్త్ సెంట్రల్ రిప్రెసెంటేటివ్ రామ్ వంకిన, ప్రతినిధులు జయరాం నల్లమోతు, అశోక్ సుంకవల్లి, నాగ్ బొల్లు, ఆర్ కె అన్నే, వేదవ్యాస్ అర్వపల్లి, అజయ్ తాళ్లూరి, చంద్ర చెన్నుపాటి బ్యాక్ ప్యాక్స్ అందజేశారు.



అమెరికాలోని కమ్యూనిటీకి తమ వంతుగా సేవలందించాలన్న ఉద్దేశంతో తానా అధ్యక్షులు నరేన్ కొడాలి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ లావు నాయకత్వంలో తానా ఈ బ్యాక్ ప్యాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తొందని తానా ప్రథినిధులు తెలిపారు. తానా నార్త్ సెంట్రల్ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచినందుకు తానా కమ్యూనిటీ సర్వీస్ కో-ఆర్డినేటర్ సాయి బొల్లినేని, కోశాధికారి రాజా కసుకుర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా బెతూన్ ఎలిమెంటరీ స్కూల్ నిర్వాహకులు, టీచర్లు మాట్లాడుతూ... తానా కమ్యూనిటీకి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. తానా బ్యాక్ ప్యాక్ కింద ఈ సంవత్సరం కూడా తమ స్కూల్‌ను ఎంపిక చేసుకుని పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేసినందుకు వారు స్థానిక తానా నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ❀













# ఒహాయో వ్యాలీ క్లీవ్‌ల్యాండ్‌లో అరోరా పాఠశాలలకు బ్యాక్‌ప్యాక్‌ల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఒహాయో వ్యాలీ బృందం 'గివింగ్ బ్యాక్ టు ది కమ్యూనిటీ' స్ఫూర్తితో నిర్వహించిన బ్యాక్‌ప్యాక్ కార్యక్రమం విజయవంతమైంది. అరోరా సిటీ కోఆర్డినేటర్ రామారావు పంగులూరి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రీజినల్ రిప్రజెంటేటివ్ ప్రదీప్ చందనం స్వయంగా పాల్గొని బ్యాక్‌ప్యాక్‌లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మి యార్లగడ్డ, నరేష్ బొద్దు, సుహాసిని అడ్డగడ, సాయిరెడ్డి టేకుర్తి పాల్గొని బ్యాక్‌ప్యాక్‌ల పంపిణీకి సహకరించారు. విద్యార్థుల కోసం సేకరించిన బ్యాక్‌ప్యాక్‌లను అరోరా పాఠశాలల ప్రతినిధులకు అందజేశారు.

స్థానిక విద్యార్థుల విద్యా ప్రయాణానికి సహకరించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తానా ప్రతినిధులు, వాలంటీర్లు, స్పాన్సర్లు, స్థానిక నాయకులు, పాఠశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సహకారాన్ని అరోరా పాఠశాలల నాయకత్వ బృందం అభినందించింది.

ఈ సేవా కార్యక్రమానికి మార్గదర్శకత్వం అందించిన తానా అధ్యక్షుడు డా. నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, రీజినల్ రిప్రజెంటేటివ్ ప్రదీప్ చందనం, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ చావా, కమ్యూనిటీ సర్వీస్ కోఆర్డినేటర్ సాయి బొల్లినేని, ఒహాయో వ్యాలీ బ్యాక్‌ప్యాక్ కో-చైర్ సతీష్ దంతులూరి, తానా బ్యాక్‌ప్యాక్ చైర్ నరేష్ బొద్దులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అలాగే, కార్యక్రమ విజయానికి సహకరించిన తానా టీమ్ స్క్వేర్ ఒహాయో కో-చైర్ సుహాసిని అడ్డగడ,






ఒహాయో వ్యాలీ బాలోత్సవం కో–చైర్ ప్రియాంక యడ్లపల్లి, ఒహాయో వ్యాలీ కళాశాల కో–చైర్ లక్ష్మి యార్లగడ్డలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

బ్యాక్‌ప్యాక్‌ల సేకరణ, ప్యాకింగ్, రవాణా మరియు పంపిణీలో సహకరించిన వాలంటీర్లు, స్పాన్సర్లు, అరోరా పాఠశాలల నాయకత్వ బృందం, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు సమాజ సభ్యులందరికీ తానా ప్రత్యేక కృతజ్ఞతలు.



# మేరీలాండ్‌లో తానా బ్యాక్ ప్యాక్ కార్యక్రమం

క్యాపిటల్ ఏరియా టీమ్ ఆధ్వర్యంలో ‘గివింగ్ బ్యాక్ టు ది కమ్యూనిటీ’ కార్యక్రమంలో భాగంగా, మేరీల్యాండ్‌లోని విండ్‌సర్ మిల్‌లో ఉన్న ‘ది ఎక్స్ఛేంజరీ’ – ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ బాల్టిమోర్ కౌంటీ పబ్లిక్ స్కూల్స్‌కు స్కూల్ బ్యాగ్‌లు మరియు ఇతర వస్తువులను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి, తమ పూర్తి మద్దతును అందించిన తానా అధ్యక్షుడు డా. నరేన్ కొడాలికి తానా క్యాపిటల్ టీమ్ ధన్యవాదాలను తెలియజేసింది. అలాగే, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ వంతు సహాయం, విరాళాలు మరియు ప్రోత్సాహాన్ని అందించిన తానా బోర్డ్ డైరెక్టర్ అనిల్ ఉప్పలపాటికి, తానా కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ సాయి బొల్లినేనికి, తానా బాల్టిమోర్ సిటీ




కోఆర్డినేటర్ ఉమాకాంత్‌తోపాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ తానా రీజినల్ రిప్రజెంటేటివ్ సుధీర్ కొమ్మి ధన్యవాదాలు తెలియజేశారు.




CAFETERIA
Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TANA


Share the Joy


Art Supplies
& Miscellaneous Treasures
Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TANA CAPITAL
స్వాగతం సుస్వాగతం
288 PREMIUM ERASER PACK



# మహిళల కోసం తానా దేశీ డాన్స్ వర్కవుట్

మహిళల ఆరోగ్యం, ఉత్సాహాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అప్పలాచియన్ రీజియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక 'దేశీ డాన్స్ వర్కవుట్' జుంబా కార్యక్రమాన్ని నిర్వహించారు. నార్త్ కరోలినాలోని హంటర్స్‌విల్లే వెటరన్స్ పార్క్‌లో సెప్టెంబర్ 12న జరిగిన ఈ కార్యక్రమానికి మహిళల నుంచి విశేష స్పందన లభించింది. దాదాపు 250 మందికిపైగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ జుంబా ఇన్‌స్ట్రక్టర్ మౌనిక కావలి మహిళలకు డాన్స్ వర్కవుట్‌లో శిక్షణ అందించారు. సంగీతానికి అనుగుణంగా ఉత్సాహంగా స్టెప్పులు వేస్తూ మహిళలు వర్కవుట్‌లో పాల్గొన్నారు. వ్యాయామంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమానికి సౌమ్యశ్రీ తలంకి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. పాల్గొన్న మహిళలందరికీ వర్కవుట్ కార్యక్రమం అనంతరం 'అమోఘం ఇండియన్ రెస్టారెంట్' సౌజన్యంతో అల్పాహారం అందించారు.

తానా హెల్త్ సర్వీసెస్ కో–ఆర్డినేటర్ మాధురి ఏలూరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచడంతో పాటు తెలుగు సమాజంలోని మహిళలను ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలిచింది.

కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, వాలంటీర్లు, పాల్గొన్న మహిళలను తానా అధ్యక్షుడు డా. నరేన్ కొడాలి, ఈవీపీ శ్రీనివాస్ లావు అభినందించారు.

ఈ కార్యక్రమం విజయవంతానికి తానా అప్పలాచియన్ రీజినల్ రిప్రజెంటేటివ్ రవి (నాని)











వడ్లమూడి, స్పెషల్ ప్రాజెక్ట్స్ కోఆర్డినేటర్ నాగ పంచుమర్తి, టీమ్ స్క్వేర్ ఛైర్ కిరణ్ కొత్తపల్లి, ఫౌండేషన్ ట్రస్టీ ఠాగూర్ మల్లినేని, అలాగే జ్యోత్స్న గంటా, పద్మజ కొమ్మినేని తదితరులు కృషి చేశారు.

మహిళల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌తో పాటు సామాజిక అనుబంధాలను పెంపొందించేలా నిర్వహించిన ఈ 'దేశీ డాన్స్ వర్కవుట్' కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.







ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org
TANA MID ATLANTIC'S
90's Ladies Night
JAMMING
A NIGHT TO REMEMBER!
MID ATLANTIC
50 EVENT
Since 2025 July
• LIVE BAND
• DANCE
• 90's HITS
Nov. 21, 2026
Saturday
Save The Date
Location :
Griffith Hall, 1325 Pottstown Pike,
Glenmoore, PA 19343
DEEPTHI KOKA
TANA Mid-Atlantic Women's Coordinator
PHANI KANTHETI
TANA Mid-Atlantic RR

# తానా - పాఠశాల 2026 విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం, తరగతులు ప్రారంభం

ఉత్తర అమెరికాలో వృత్తి ఉపాధి రీత్యా నివసిస్తున్న వేలాది తెలుగు కుటుంబాల చిన్నారులకు తెలుగు నేర్పించే వేదిక తానా -- పాఠశాల. 2026 -- 27 సంవత్సరానికి విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులతో ఆన్ లైన్ సమావేశం నిర్వహించామని పాఠశాల అధ్యక్షులు భానుప్రకాష్ మాగులూరి తెలిపారు. పలు ప్రశ్నలకు బదులిస్తూ సూచన, సలహాలను స్వీకరిస్తూ కార్యక్రమం ఆద్యంతం గొప్పగా జరిగింది. ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షులు నరేన్ కొడాలి, కోశాధికారి రాజా కసుకుర్తి కూడా పాల్గొని విద్యార్థులకు తమ సందేశాన్ని అందించారు. ప్రథమంగా ఐదేళ్ల పైబడిన చిన్నారులకు పలుకు, అడుగు, పరుగు, వెలుగు విభాగాలలో సరళంగా తెలుగు భాషను నేర్పిస్తూ, వారికి భాషపై మక్కువ కల్పిస్తూ, సులభపద్ధతిలో బొమ్మలతో కూడిన పాఠాలను బోధిస్తూ, అంతిమంగా తమ అమ్మ, నాయనమ్మ, తాతలతో తెలుగులో స్పష్టంగా రాస్తూ, చదువుతూ, సంభాషించే స్థాయికి చేర్చటమే పాఠశాల ఆశయం, లక్ష్యం.

ఈ వారం అమెరికాలో పలు పట్టణాలలో తరగతులు ఆరంభించారు. చిన్నారుల సృజనాత్మకతను పెంచుతూ, సరళ పద్ధతిలో భాషను అనుసంధానిస్తూ స్వచ్ఛందంగా కృషి చేస్తున్న ఉపాధ్యాయుల నిరంతర ప్రయత్నం అసామాన్యం. వారికి సర్వదా అభినందనలు. మనకు తెలిసిన వంద మందికి పాఠశాల వేదికను పరిచయం చేస్తూ ప్రత్యక్ష, ఆన్ లైన్ తరగతుల్లో నేర్చుకునే విధంగా ప్రోత్సహించటం మనందరి కర్తవ్యం. భాషే బంధానికి మూలం. తెలుగును పరిరక్షించుకుంటూ మరో తరానికి అందిద్దాం.

భాషకు వారసులుగా చరిత్రలో మనవంతు భాద్యతను నిర్వర్తిద్దాం. ❀



ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

# రామాయణం

## నైతికవిలువల తరగతులు

(ఇతిహాసాలలోని కధామృతం)

## Classes on Ethical Values from Ramayana for all age groups

**Batches starting on Wed, Thu, Sat & Sun**



**Registration link : https://events.tana.org/event/viswa-gurukulam-2026**

**Dr. NAREN KODALI**
President

**SRINIVAS LAVU**
EVP

**More info:**

**RAJANI MARAM**
viswagurukulam@tana.org



# తానా మిడ్-అట్లాంటిక్ అడాప్ట్-ఎ-హైవే విజయవంతం

మిడ్ అట్లాంటిక్ విభాగం చేసే సేవా కార్యక్రమాలు తెలుగు కమ్యూనిటీతో పరిమితం కాకుండా తాము నివసిస్తున్న అమెరికా ప్రజలకు కూడా ఉపయోగపడేలా సేవలను అందిస్తున్నాయి. అందులో భాగంగా సెప్టెంబర్ 13వ తేదీన పెన్సిల్వేనియాలోని మెకానిక్స్ బర్గ్‌లోని ఉడ్స్ డ్రైవ్ వద్ద అడాప్ట్ హైవే కార్యక్రమాన్ని నిర్వహించింది. వరుసగా మూడవ ఏడాది కూడా ఇలాంటి కార్యక్రమాన్ని తానా మిడ్ అట్లాంటిక్ విభాగం నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మందికిపైగా వలంటీర్లు పాల్గొని రోడ్ల శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలవడంతోపాటు సహకారాన్ని అందించిన సతీష్ చుండ్రు, రాజు గుండాల, శ్రీనివాస్ కోట, వెంకట్ ముప్ప, శ్రీనివాస్ అబ్బూరి, సాంబ నిమ్మగడ్డ, కృష్ణ పుట్లూరి, శ్రీనివాస్ కాకర్ల, రాజేష్ కందుల, రామారావు చెరుకుమల్లికి తానా మిడ్ అట్లాంటిక్ టీమ్ ధన్యవాదాలను తెలియజేసింది. మాతో కలిసి తమ శక్తిని, సమష్టి కృషిని, సమాజసేవ పట్ల ఉన్న అంకితభావాన్ని చాటుకున్న మెకానిక్స్ బర్గ్ ఎఫ్‌టిసి టీమ్‌లు 'ది జావేంజర్స్' (FTC Team #8486) మరియు వారి సిస్టర్ టీమ్ 'ఆర్కిటెక్స్' (FTC Team #25795)కి కూడా ప్రత్యేక ధన్యవాదాలను తానా నాయకులు తెలియజేశారు.








తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి. ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ లావు, బోర్డు డైరెక్టర్ రవి పొట్లూరి, తానా మిడ్-అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి ఫణి కంతేటి, తానా బెనిఫిట్స్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు ఈ గొప్ప కార్యక్రమం కోసం 100 మందికి పైగా వాలంటీర్లను ఒకచోట చేర్చి, సమాజసేవపట్ల అత్యుత్తమ అంకితభావాన్ని కనబరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారందరికీ తానా నాయకత్వం ధన్యవాదాలు చెప్పింది. ❀








# తానా–తామా ఆధ్వర్యంలో 'ఉపస్తంభ' యోగా కార్యక్రమం

ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించడంతో పాటు కమ్యూనిటీ సభ్యులను ఒకే వేదికపైకి తీసుకు రావాలనే ఉద్దేశంతో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), మెట్రో అట్లాంటా తెలుగు సంఘం (తామా) సంయుక్తంగా నిర్వహించిన 'ఉపస్తంభ' యోగా కార్య క్రమానికి విశేష స్పందన లభించింది.

జార్జియాలోని ఆల్ఫారెట్టాలో ఉన్న కెటి బాంక్వెట్స్ వేదికగా ఆగస్టు 9, 2026న ఈ కార్యక్రమం జరిగింది. ప్రముఖ యోగా శిక్షకులు, సామాజిక కార్యకర్త కిరణ్ చుక్కపల్లి నేతృత్వంలో దాదాపు రెండు గంటలపాటు సాగిన ఇంటరాక్టివ్ యోగా వర్క్‌షాప్‌లో 50 మందికి పైగా సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారికి కిరణ్ చుక్కపల్లి సూర్య నమస్కారాలతో పాటు వివిధ సాంప్రదాయ నమస్కార పద్ధతులను పరిచయం చేశారు. వయస్సు, శారీరక సామర్థ్యాలకు అనుగుణంగా అందరూ సాధన చేయగలిగే పలు యోగాసనాలను ప్రాక్టికల్‌గా నేర్పించారు.

ముఖ్యంగా ప్రాణాయామం, శ్వాసక్రియ పద్ధతులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. వివిధ యోగా భంగిమలను సాధన చేసే సమయంలో శ్వాసను సరైన విధంగా ఎలా సమన్వయం చేసుకోవాలో పాల్గొనేవారికి వివరించారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శరీరం–మనస్సు మధ్య సమతుల్యతకు ఉప యోగపడే సాధన అని కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో తానా, తామా నాయకత్వ బృందాల సహకారం కీలకంగా నిలిచింది. తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, పాస్ట్ ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, ఆర్ఆర్ శేఖర్ కొల్లు, బోర్డు డైరెక్టర్ భరత్ మద్దినేని, ఫౌండేషన్ ట్రస్టీ, తామా చైర్మన్ మధుకర్ యార్లగడ్డ, సోషల్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ సునీల్ దేవరపల్లి, వుమెన్ సర్వీసెస్ కోఆర్డినేటర్ సెక్రటరీ సోహిణి అయినాల కార్యక్రమానికి






తమ సహకారం అందించారు. తామా ప్రెసిడెంట్ సునీత పొట్లూరి మార్గదర్శకత్వం కూడా కార్యక్రమ నిర్వహణకు తోడ్పడింది.

కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మాలతి నాగభైరవ, ఆర్తిక అన్నే, పూలని జస్తి, శ్రీనివాస్ ఉప్పు, చైతన్య కొర్రపాటి, రాజేష్ జంపాల, తిరు చిల్లపల్లి (తామా ప్రెసిడెంట్ ఎలెక్ట్), పార్వతి కొంపెల్ల, రాఘవ తాడవర్తి, యశ్వంత్ జొన్నలగడ్డ, హరికృష్ణ అద్దంకి, శ్రీనివాస్ రామనాధం, సురేష్ ధూళిపూడి తదితరులు కీలకంగా వ్యవహరించారు.

కార్యక్రమానికి వేదికను అందించిన కెటి బాంక్వెట్స్ నిర్వాహకుడు కిషోర్ తాటికొండకు తానా-తామా ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యోగా శిక్షకుడు కిరణ్ చుక్కపల్లి, నాయకత్వ బృందాలు, నిర్వాహకులు, వాలంటీర్లు, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

కమ్యూనిటీ సభ్యుల ఆరోగ్యం, శారీరక-మానసిక శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నిర్వహించిన ఈ తరహా కార్యక్రమాలకు మంచి స్పందన రావడం పట్ల తానా, తామా ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు.



# తానా - పాఠశాల ఉపాధ్యాయ దినోత్సవ వేడుక



అమెరికా రాజధాని వేదికగా తానా – పాఠశాల ఆధ్వర్యంలో ప్రవాస భారతీయుల సమక్షంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఆచార్యులు, విద్యావేత్త మూల్పూరి వెంకట్రావు గారిని ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని పాఠశాల అధ్యక్షులు భానుప్రకాష్ మాగులూరి సమన్వయపరచారు.

భారతదేశ రెండవ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజును మననం చేసుకుంటూ వారికి ఘన నివాళి అర్పించారు.

అనాదిగా సమాజ పురోగతికి పునాది అయిన అక్షర జ్ఞానం, విజ్ఞానం అందిస్తూ, దిశానిర్దేశం చేస్తూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేసే నిస్వార్థ సేవలను, వారి కృషిని గుర్తించి గౌరవించుకోవడం సమాజాన్ని సంస్కరించుకోవటమే అని వెంకట్రావు అన్నారు. మాతృభూమి, మాతృబాష మన మూలాలుగా... తరాలు మారుతున్నా, విజ్ఞాన మాధ్యమాలు మారుతున్నా విజ్ఞానం అందించే గురు స్థానం శాశ్వతంగా పదిలమని అది మన సంస్కృతిలో భాగమని భానుప్రకాష్ అన్నారు.

ప్రవాస భారతీయ పెద్దలు మాట్లాడుతూ గురు పరంపర మన ఘన చరిత్ర అని, తల్లిదండ్రుల తర్వాత మన ఉన్నతి, అభ్యున్నతిని తనను మించి తన శిష్యుడు ఎదగాలని కాంక్షించే నిస్వార్థ భావం ఒక్క గురువుకే సాధ్యమని అందుకే భారతీయ ధర్మంలో ఆచార్య దేవోభవ అని కీర్తిస్తూ గురు స్థానాన్ని శిఖరాగ్రాన నిలబెట్టారన్నారు. ప్రవాస పెద్దలందరూ కలిసి ప్రొఫెసర్ వెంకట్రావును సన్మానించి అభినందించారు. ❀

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

## TELUGU ASSOCIATION OF NORTH AMERICA

TANA — Our Youth are Our Heritage — Est: 1977 — www.tana.org

LEAD THE PATH FOUNDATION

& LEAD THE PATH FOUNDATION

# Charity Event at Women Shelters

**Date :9-26-2026**

Happiness doesn't result from what we get, but from what we give

LOCATION : WOMEN SHELTERS IN ILLINOIS



**PLEASE CONTACT FOR INFORMATION ON DONATION**

**UMA (630) 776 -9394 | SANDHYA (847) 271- 4951**

**SRIDEVI (630) 344 - 3529**

**Dr. NAREN KODALI** President | **SRINIVAS LAVU** EVP

---

**DR. UMA R. KATIKI (ARAMANDLA)**

**NRI STUDENTS COORDINATOR - (630) 776-9394.**

---

SRI VASAMSETTI | SRUTHI GUJJULA | GURPREET SINGH | BHASKAR | KEERTHI | CHITTI BABU
LAKSHMI | INDU | KALYAN | SWATHI | MURALI | SANTHI | SRIDEVI | SANDHYA | PRANATHI
HEMA| SIRISHA | LAKSHMI.M | SAHITHI | VAISHNAVI | PRUDVI
HEMALATHA | CHENNAKRISHNA.

---

VIJAY KORRAPATI | HEMA KANURU | CHIRANJEEVI GALLA | SRIHARSHA. G
UGANDHAR NAGESH | YUGANDHAR YADLAPATI | HANU CHERUKURI | KRISHNA MOHAN CHILMARUR

# మిడ్-అట్లాంటిక్ విల్ అండ్ ట్రస్ట్ డ్రైవ్ విజయవంతం

**తానా** మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో కమ్యూనిటీకి ఉపయోగపడేలా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఆగస్టు 29వ తేదీన ఫిలడెల్ఫియాలోని కింగ్ ఆఫ్ ప్రష్యాలో తానా మిడ్ అట్లాంటిక్ విభాగం ఏర్పాటుచేసిన విల్ అండ్ ట్రస్ట్ డ్రైవ్ కార్యక్రమం కూడా విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి 60 మందికి పైగా హాజరై వివరాలను తెలుసుకున్నారు.

చుగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వారు ఉదారంగా ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించడమే కాకుండా, ఉచితంగా తమ విల్ అండ్ ట్రస్ట్ ప్లానింగ్ తెలుసుకునే అవకాశాన్ని కల్పించారని తానా బెనిఫిట్స్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు తెలిపారు. ఈ కార్యక్రమంలో విల్ అండ్ ట్రస్ట్ ప్రాముఖ్యతను తెలియజేశారు.

ఈ ఈవెంట్‌ను ఎంతో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సమర్థవంతంగా నిర్వహించారు. పాల్గొన్న కుటుంబాలకు ప్రత్యేక సమయ స్లాట్‌లను కేటాయించి, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రక్రియ చేసారు.

కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించడంతోపాటు విజయవంతం చేసిన తానా మిడ్ అట్లాంటిక్ టీమ్‌ను తానా బోర్డు డైరెక్టర్ రవి పొట్లూరి అభినందించారు. అలాగే, 'చుగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ద్వారా సమాజానికి నిరంతరం సేవలు అందిస్తూ, ఈ ఈవెంట్‌కు ఉదారంగా స్పాన్సర్‌షిప్ అందించిన సతీష్ నల్లాను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమ విజయానికి విశేష సహకారం మరియు సేవలు అందించిన రంజిత్ మామిడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.











తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, బోర్డు డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్-అట్లాంటిక్ రీజినల్ రిప్రజెంటేటివ్ ఫణి కంతేటి,బెనిఫిట్స్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు ఈ కార్యక్రమం చక్కగా విజయవంతమయ్యేందుకు మార్గదర్శకత్వం చేశారు.

## ప్రపంచ సాహిత్య వేదిక 95వ సమావేశం

# తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో సాహితీ సందడి

తానా సంస్థ సాహిత్య విభాగం 'తానా ప్రపంచ సాహిత్య వేదిక' ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలుగా 'నెల నెలా తెలుగు వెలుగు' పేరిట ప్రతి నెలా ఆఖరి ఆదివారం అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశాలు నిర్వహిస్తున్న విషయం తెలిసినదే.

వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు రాష్ట్ర భాషా దినోత్సవం జరుపు కుంటున్న సందర్భంగా తానా ప్రపంచ సాహిత్యవేదిక 'తెలుగే మన వెలుగు' అనే అంశంపై జరిపిన 95వ అంతర్జాల సమావేశం సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ స్వాగతోపన్యాసంతో ప్రారంభమై ఉల్లాసంగా జరిగింది.

ముఖ్య అతిథి మరియు కీలకోపన్యాసకునిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరు రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ, తెలుగు భాష పరిరక్షణ, పరివ్యాప్తికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే ఒక సలహా కమిటీని ఏర్పాటుచేసి తెలుగు భాషాభివృద్ధికి చేపట్టవలసిన చర్యల గురించి చర్చించి తగు విధివిధానాలను రూపొందిస్తాం అని అన్నారు.

మన తెలుగుభాషకు అద్భుతమైన సేవ చేసిన మహనీయులను, ప్రముఖ వ్యక్తులను మరచిపోకూడదని అందువల్లనే మా ఉండి ప్రాంతంలో పుట్టిన తిరుపతి వెంకట కవులలో ఒకరైన తిరుపతిశాస్త్రి మరియు చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని, అలాగే కొత్తగా కడుతున్న ఒక బ్రిడ్జికి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త డా. ఎల్లాప్రగడ సుబ్బారావు బ్రిడ్జిగా నామకరణం చేస్తున్నామన్నారు. ఇలాంటి మహానుభావులు భావితరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు.

తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ... ఆంగ్లభాష ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుంటూనే తెలుగుభాషను నిలబెట్టుకోవడంలో తల్లిదండ్రుల బాధ్యత గురుతరమైనదని అలాగే ప్రభుత్వం అన్ని శాఖలలోను తెలుగు భాషను వాడాలని, పరిపాలనా భాషగా తెలుగు






ఎంటిని తెలుగులో అనువాదం అయ్యేటట్లు చూడాలని, దానివల్ల ఆంగ్లం, తెలుగు రెండు భాషలు వచ్చిన వారికి కొన్ని ఉద్యోగాలు లభిస్తాయన్నారు. కనీసం ఐదవ తరగతి వరకు మాతృభాషలో విద్యాభోదన జరగవలసిన అవసరం ఉందన్నారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆచార్య డా. శలాక రఘునాధశర్మ మాట్లాడుతూ, ఎన్ని భాషలలోని పదాలనైనా అవలీలగా తనలో మిళితం చేసుకోగల శక్తిగల గొప్ప భాష తెలుగు అని, అందుకే పరభాషీయులు, శ్రీ కృష్ణ దేవరాయలతో సహా విదేశీయులు సైతం మన తెలుగు భాషా వైభవాన్ని మెచ్చుకున్నారన్నారు. మన తెలుగుభాషను విస్తృతం చెయ్యడంలో నిర్లక్ష్యం తగదన్నారు.

విశిష్టఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతికశాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు తెలుగు భాషా, సంస్కృతులకు పాటుపడుతున్న వారికి ప్రతి సంవత్సరం తెలుగు భాషా పురస్కారాలు, కళారత్న పురస్కారాలు అందజేస్తున్నామన్నారు. గిడుగు రామమూర్తి మునిమనుమరాలు గిడుగు లక్ష్మీ కాంతికృష్ణ తన ముత్తాత గిడుగు రామమూర్తి ఎన్నో ప్రతికూల పరిస్థితులను తట్టుకుని గ్రాంధికభాషను వ్యవహారిక భాషగా తీర్చిదిద్దారన్నారు.

మేము కూడా ఆయన అడుగుజాడలలో నడుస్తూ సంవత్సరం భాషా సాహిత్య వికాసాల కోసం కృషిచేసిన వారికి పురస్కారాలందిస్తున్నామన్నారు. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు డా. మాడభూషి సంపత్‌కుమార్ మాట్లాడుతూ, తెలుగుకు ప్రాచీన భాష హోదా తెచ్చుకోవడంలో సఫలీకృతం అయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తెచ్చుకోవడంలో వెనుకబడే ఉన్నామని, ఈ విషయంలో మన పార్లమెంట్ సభ్యుల సహకారం అవసరం అన్నారు.

తెలుగు భాషోద్యమ సమాఖ్య కార్యదర్శి డా. గుంటుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, పిల్లలకు తెలుగు భాషను నేర్పడంలో అధునాతనమైన పద్ధతులను వాడాలని, కేవలం వారికి వచ్చే మార్కులతో సంతృప్తి పడకుండా వారికి భాష ఎంతవరకు పట్టుబడుతుంది అని ఆలోచించాలి, క్షేత్రస్థాయిలో మార్పులపట్ల ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ రమేశ్ కందుల మాట్లాడుతూ, కాలక్రమేణా తెలుగుభాష అన్ని రంగాలలోను మార్పులు చెందుతూ వస్తుందని, అందరం కలసి తెలుగుభాషకు పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేద్దాం అన్నారు.

తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర పాల్గొన్న అతిథులకు, ఈ కార్యక్రమ విజయానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలను తెలియజేశారు.


Kadali

# బ్రాహ్మణరెడ్డిగారి మేడలో భజన సంఘం

గురువారం ఆవేళ.

దీపాలవేళ అవుతుంది.

పసలపూడి కొత్త సంతపేటలో వున్న బ్రాహ్మణరెడ్డిగారి మేడలో జరగబోయే సాయిబాబు భజన కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఒక్కొక్కళ్లూ అక్కడికి జేరుతుంటే ఉప్మా చేసి భజన మధ్యలో అందరికీ పెట్టే ఆ గవళ్ల మనిషైన రేలంగి శేషమ్మ ఆదరాబాదరా వచ్చేసి వంటశాలలో కెళ్లిపోయింది.

ఎక్కణ్నుంచొచ్చేడో గుమిగూడుతున్న ఆ జనం మధ్యలోకొచ్చేడు. పొడగాటి లాల్చీ, పంచా కట్టుకొచ్చినా ముసలాయన అందర్నీ పలకరిస్తా, చాలా సందడి చేస్తా సంతలో కూరగాయల దుకాణం పెట్టే ఉల్లిపాయల గంగిరెడ్డిగారి చెంద్రారెడ్డి దగ్గరకొచ్చి, "ఇవేళ అక్టోబరు 15 కదా?" అన్నాడు.

"అవునండీ," అన్నాడా చెంద్రారెడ్డి.



"సరిగ్గా ఇదేరోజు. ఆ 1918వ సంవత్సరం అక్టోబరు పదిహేనో తేదీ మధ్యాహ్నం రెండు గంటల ముప్పై నిమిషాలకి, దశమి వెళ్లగా ఏకాదశి ఘడియలో మసీదులో వున్న తన గద్దెమీద కూర్చుని పక్కనే వున్న బయ్యాజీ పాటిల్ శరీరం మీదకి వాలి తన ఆఖరిశ్వాస విడిచేడాయన..."

"ఎవరండీ ఆయన?" అడిగేడు చెంద్రారెడ్డి.

"ఇంకాస్సేపట్లో ఎవరి భజన మొదలెట్టబోతున్నారు మీరు?" అడిగేడు ముసలాయన.

"మా షిరిడీ సాయిబాబాది."

"ఆయనే... ఆ తుదిశ్వాస విడిచింది."

''అవునా! ఇది మా పసలపూడి జనాలకి తెలీదండీ?"

"తెలీదుగాబట్టే చెప్పడానికొచ్చేను," అంటా కాస్త దూరంగా నిలబడ్డ ఇంకో గుంపు దగ్గరకెళ్లిపోతుంటే అతన్నే చూస్తున్న చంద్రారెడ్డి, 'ఈయనెవరో తెలుగు మాటాడ్తున్నాడుగానీ మన ప్రాంతమెల్లలేదు,' అను కున్నాడు.

1960 నాటినించీ వాళ్ల మేడ వెనకాల సావిట్లో ప్రతి గురువారం భజన కార్యక్రమాలు చేయించే బ్రాహ్మణ రెడ్డిగారు మధ్యలో టిఫిన్లు పెట్టడానికి చిన్న ఇంటర్వెల్ ఇచ్చేవారు. ఆ టైములో సాయిబాబు గురించి చిన్న ఉపన్యాసంలాంటిదిస్తుంటే, ఆ రేలంగి శేషమ్మ చేసిన ఉప్మాని కొబ్బరికాయ పచ్చట్లో అద్దుకుని తింటా వింటా ఒక లోకానికెళ్లిపోయేవారు జనం.

అలాంటి బ్రాహ్మణరెడ్డిగారు 1970 ప్రాంతాల్లో కాలంచేసినా ఈ భజన మట్టుకి ఆగకుండా ఇప్పటికీ జరుగుతానే ఉంది.

భజనలో హార్మోనియం వాయించడానికి మాచవరం వెళ్లే దారిలో వుండే ఈగల బుల్లియ్య వస్తాడు.

డోలక్ వాయించడానికి వంతెన కిందున్న సత్రం లోంచి గంగిరెడ్లోళ్ల మంగరాజొస్తాడు. పాటలు పాడ్డానికి పద్మశాలీల పోతనా, శత్రుఘ్నురెడ్డి, చింత్రా క్రిష్ణారెడ్డి దిగిపోతారు.

ప్రతివారంలాగే ఈ వారం కూడా వచ్చేస్తున్న ఆ జనంతోపాటు నేనూ కుమ్మరి త్యాగరాజూ కోముట్లు చిన్నాగాడూ జతలు గట్టుకుని మరీజేరేం ఇక్కడికి. మరి



బ్రాహ్మణరెడ్డిగారి మేడ



మేమొచ్చిందా సాయిబాబు మీద భక్తితో గాదండి, భజన మధ్యలో పెట్టే ఉప్మా కోసం.

మొదలైన భజన్లో ఎప్పుడూలేని కొత్త కళొచ్చిందా వేళ. పరవశించిపోతా పాడేస్తున్న ఆ పోతన పాటకి, చింతా ప్రభాకర్రెడ్డీ తనూ కలిసాడిన నాటకాల రోజులు గుర్తుచేసుకుని మరీ ఆ బుల్లియ్య హార్మోనియం వాయిస్తుంటే జనం కళ్లల్లో జారినా భక్తి గురించి ఇలాగలాగని చెప్పలేం. అలాగుంది. అంత బాగుంది.

అదలా జరుగుతుండగా ఆమధ్యలోంచి బయటి కొచ్చినా ముసలాయన సావిడి స్తంభం దగ్గర నిలబడున్న పులగం గంగిరెడ్డిని పక్కకి పిల్చి, "నువ్వు బోదకాలు సూరమ్మగారి మనవడివి గదా?" అన్నాడు.

స్టన్నయిపోయినా గంగిరెడ్డి, "అరె?" అన్నాడు.

"నువ్వు తాపీ పనికెళ్తుంటావు గదా?" అన్నాడు ముసలాయన.

"అవును," అన్నాడు.

"ఈ వూళ్లోనేగాదు వెదురుపాక అవతలున్న నదురు బాదదాకా వెళ్తుంటావు తాపీపనికి అవునా?"

"అవునండి తాతగారూ!"

"పనిలో వచ్చిన డబ్బులు పోగేసి వాళ్లకీ వీళ్లకీ వడ్డీలకిస్తుంటావు గదా?"

"అ... నా స్టోరీ మీకెలా తెలుసండి బాబూ!"

నవ్వేసినా తాత, "ముందు జరగబోయే అసలు స్టోరీ చెప్పనా?" అన్నారు.

"చెప్పండి బాబూ చెప్పండి?" అన్నాడా గంగిరెడ్డి.

"విన్నాకా అల్లరి చెయ్యకూడదు మరి."

"అలాగేనండి."

"ఎవరితోనూ ఏం మాటాడకుండా ఆ భజనలోకెళ్లి కూర్చోవాలి మరి."

"అలాగలాగే."

''సరే విను,'' అంటా కళ్లు మూసుకున్న ముసలాయన, "ఇలా వడ్డీలకి ఇచ్చి... ఇచ్చి కొన్నాళ్లకి కోటీశ్వరుడివి అయిపోతావు. అంతా నిన్ను వడ్డీల గంగిరెడ్డి అని పిలుస్తారు," అనేటప్పటికి, "అయ్యబాబోయ్ నిజమా," అంటా అరిచేడా గంగిరెడ్డి.

"అరవొద్దని ముందే చెప్పేను," అనేటప్పటికి, 'అలాగే,' అని తలూపుతా ఆ భజన మంటపం లోపలకెళ్లి పోయేడా కుర్ర గంగిరెడ్డి.

*

హోటేలు కృష్ణ మేనల్లుడు రాజు చాలా బాగా పాడతాడు. వాళ్ల మాయ్య హోటల్లోకొచ్చిన జనాలకి టిఫిన్లు సప్లై చేసే ఆ రాజుకి ఒక్క పాద్దం తప్ప ఇంకోటి రాదు. అలాంటా రాజు ఆవేళ భజన్లో రెండు పాటలు పాడేటప్పటికి ఎప్పుడూ ఎవర్నీ మెచ్చుకోని ఈగల

బుల్లియ్యగారు చాలా బాగా మెచ్చుకుంటా, "ఇంకనించీ ప్రతి లక్ష్మివారం వచ్చేస్తుండు రాజూ!" అన్నాడు.

అంతే ఆ మాటకి ఉబ్బితబ్బిబ్బయిపోతా, చాలా హుషారుగా ఆ జనంలోంచి బయటికొస్తుంటే ఆపిన ముసలాయన అతని కళ్లల్లోకే చూస్తున్నాడు.

"ఏంటి తాతా?" అన్నాడు రాజు.

అలా చూసి చూసి తల ఆకాశంకేసి తిప్పినా తాత, "నీది మామూలు జాతకం కాదబ్బాయ్," అన్నాడు.

అర్థంగాని రాజు, "అంటే ఏంటి తాతా?" అన్నాడు.

"ఏంలేదు... నువ్వు చాలా పైపైకెళ్లిపోతావు జీవితంలో," అన్నాడు ముసలాయన.

"అంటే సినేమాల్లో ఘంటసాలోళ్లాగ పెద్ద పాటగాడ్నయిపోతానంటావా?"



మేడ పైకి మెట్లు

"కాదు... నువ్వు పైకొచ్చేది పాడే రంగంలో కాదు రాజూ!"

"మరీ?... మా మాయ్య హోటల్లో టిఫిన్లు సప్లై చెయ్యడం, ఈ పాడ్డం తప్ప ఇంకేంరాదే మనకి?" అన్న ఆ రాజు భుజం మీద చెయ్యేసిన ముసలి తాత, "నువ్వు పైకొచ్చేది రాజకీయరంగంలో."

స్పృహతప్పి కిందపడిపోయినా హొటేలు రాజుని నీళ్లుకొట్టి పైకి లేపిన తాత, "అవును రాజూ! నువ్వు వృద్ధిలోకొచ్చేది రాజకీయరంగంలోనే," అన్నాడు.

"చూడు తాతా! నువ్వెక్కడ్నుంచొచ్చేవో అసలేం మాటడతన్నావో నాకేం అర్థంగాటం లేదు," అని ఆ రాజంటే నవ్వేస్తా అతని భుజం మీద చెయ్యేసిన తాత, "నువ్వు ఈ వూరికి ప్రెసిడెంటువి అవుతావు," అన్నాడు.

"ఎన్నో ఏళ్లనించి కర్రి మందారెడ్డిగారి వంశీకులీ వూర్ని ఏలుతన్నారు తెల్సా?"

"వాళ్లమీద పోటీచేసి నెగ్గుతావు నువ్వు."

"ఏంటీ ఇప్పుడీ వూరి ప్రెసిడెంటు కర్రి వెంకయ్య గారిమీద పోటీచేసి నెగ్గుతానంటావా?"

"అవునుగాక అవును. అంతేగాకుండా రాజకీయ నాయకుడిగా ఈ ఏరియా అంతా మారుమోగిపోతావు. దాంతో మీ పెద్దోళ్లు నీకు పెట్టిన నీ అసలు పేరు బయటి కొచ్చేస్తుంది."

"ఏంటి తాతా నువ్వు మాటాడ్తుంది?"

"నిజం నాయనా."

"నాకేం నమ్మబుద్ధెయ్యడం లేదు."

"ఇప్పుడేం నమ్మొద్దులేగానీ నేను చెప్పిందెవరికీ చెప్పకండా, ఏ చప్పుడూ చెయ్యకండా వెళ్లి భజన్లో కూర్చో," అంటా జనంలో కెళ్తున్న రాజునాపి, "ఇప్పుడిది బయటెవరికన్నా చెపితే నవ్వేస్తారు కాబట్టి చెప్పొద్దు రాజూ... ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పొద్దు," అంటా అప్పుడే అక్కడికొచ్చినా కర్రి నాగేంద్ర ప్రసాదుని చూస్తా అతని దగ్గరకెళ్లేడు.

అలా వెళ్లిన తాత ఆ భజన పాటలకి చాలా అద్భుతంగా డేన్సు చేస్తున్న ఆ ప్రసాదునే చూసి చూసి, 'అయ్యే పాపం,' అనుకుంటా బయటికొచ్చేడు.

ఆలోచిస్తా ఆ సావిడి ముందు ఖాళీస్థలంలో నడుస్తున్న తాతకి ఆ చింతా బ్రాహ్మణరెడ్డిగారి చిన్న మనవడు సుబ్బారెడ్డి కనిపించేడు.

అప్పుడే వాళ్ల మేడలోంచి బయటికొస్తున్న ఆ సుబ్బారెడ్డి తలమీద చెయ్యేస్తా, “నువ్వు చాలా అందంగా వుంటావు తెల్సా?” అంటే జవాబు చెప్పకుండా నవ్వేసేడు సుబ్బారెడ్డి.

ఆ తాత కూడా నవ్వేస్తా, “నీకంటే ఆడోళ్లు చాలా నయం. స్నానాల గదిలోకెళ్తే కనీసం గంటగ్గానీరావు. అద్దం ముందు పానితో పాపిడి తీసుకుని తల దువ్వుకోడానికే అరగంట పడుతుంది నీకు,” అనేటప్పటికి, “అరె!... మీకెలా తెల్సు?” అన్నాడు సుబ్బారెడ్డి.

నవ్వేసిన ముసలి తాత, “ఇంకా చాలా తెల్సు. జరిగిపోయినియ్యి గాకుండా జరగాల్సినవి కూడా తెల్సు,” అన్నాడు.

“ఏం తెలుసో చెప్పు?” అన్నాడు సుబ్బారెడ్డి.

“నీ సంగతులు నీగ్గాకుండా ఇంకెవరికైనా చెపుతానుగానీ ఒక్కటి మట్టుకి గట్టిగా చెపుతాను,” అన్నాడా ముసలి తాత.

“ఏంటీ?” అడిగేడు సుబ్బారెడ్డి.

“నీకు డెబ్బై అయిదేళ్లొచ్చినా నీ ముఖంలో అందం పోదు. నీకు ముసలితనం రాదు,” అంటా ఆగి, “ఆ కర్రి నాగేంద్రప్రసాద రెడ్డి గురించి చెపుతాను కొంచెం వింటావా?” అన్నాడు.

“చెప్పు,” అన్నాడు సుబ్బారెడ్డి.

“ఆ నాగేంద్రప్రసాదుకున్న తాళజ్ఞానం చాలా తక్కువమందికుంటుంది. అంటే నూటికో నలుగురికి అన్నమాట. అంత గొప్పోడా కుర్రోడు. అంత గొప్పగా నృత్యం చెయ్యగలడు. అలాచేసి దేశంలో చాలా పేరెల్లిపోతాడు.

“ఒకసారి మద్రాసు వెళ్లాడు. అక్కడ చాలా ప్రతిభ గల ఒక నాట్యాచార్యుడితో ఒక గానం తాలూకు తాళం విషయంలో ఘర్షణ జరుగుతుంది. ఖండతాళమని ఈ ప్రసాదూ, కాదు జంపెతాళం అని ఆ నాట్యాచార్యుడూ పోట్లాడుకుంటారు.



మేడ లోపల భజన చేసే హాలు

“చివరికీ ప్రసాదు మాటే నెగ్గుతుంది. అది ఖండ తాళమే.

“నాట్యంలో మహోన్నతమైన దశకెళ్లాల్సిన ఆ నాగేంద్రప్రసాదరెడ్డి చాలా గొప్పగా దశ తిరిగిపోయే దశలో అతనికి తాగుడు అలవాటవుతుంది. చివరికి ఆ అలవాటు అతన్ని సర్వనాశనం చేసి, అతని ప్రాణాలు తీస్తుంది.”

అంతా విన్న ఆ చింతా సుబ్బారెడ్డి, “అదేంటి ఆ ప్రసాదిప్పుడు బానే వున్నాడు గదా?” అన్నాడు.

“ఇప్పుడున్నాడు. ఇంకముందలాగవుతాడు. ఆ తర్వాత నేను చెప్పినట్టు అంతమవుతాడు.”

“అవునా???”

“అవును నేనన్నది నిజం.”

రాత్రి తొమ్మిదయ్యింది. టిఫిన్లు కోసం భజన ఆగింది.

ఆ ముసలాయనకి పెడదామని చూస్తే ఎక్కడా కనపడలేదు.

అసలెవరతను? ఆ ఇంటి అల్లుడయిన నర్సిరెడ్డి గారికి తెల్సినతనా అని వాకబు చేస్తే కాదని తేలింది. ఆయన కొడుకులయిన బ్రాహ్మణరెడ్డి (ముసలాయన పేరు ఈ అబ్బాయికి పెట్టార్లే) తాలూకా అంటే కాదు కాదన్నాడు. మరి రెండో అబ్బాయి సుబ్బారెడ్డి తాలూకా అంటే అసలు కాదన్నాడు.

మరెవరు? చాలామంది భజన మధ్యలో పెట్టే ఉప్మాకోసం ఇప్పుడు మాలాగొస్తుంటారు. ఈ తాత ఆ బాపతా అంటే అది తినకుండానే వెళ్లిపోయేడు.

మరెవరా మనిషి? ఎందుకొచ్చేడా మనిషి?

మర్నాడు ఈ పసలపూడిలోనే గాకండా ఈ వూరి కాలవ అవతలున్న చెల్లూరులోనూ వూరికి కుడిపక్కనున్న మాచవరం, ఎడంపక్కనున్న రామచంద్రపురంలోనూ, మా పసలపూడి వెనక స్మశానం దాటేకా వచ్చే వెదురుపాకా, కొంకుదురూ ఇలా మా చుట్టుపక్కలున్న వూళ్లన్నీ తిప్పి వెతికించేరుగానీ మరి కనపడలేదా ముసలాయన.

*

తాపీపని చేసుకునే పులగం వీరెడ్డి చిన్నాచితకా వడ్డీవ్యాపారాలు మొదలెట్టి, కొన్నాళ్లకి కోటీశ్వరుడైపోయిన తన్నిప్పుడు తాపీ వీరెడ్డనకండా, 'వడ్డీల వీరెడ్డి,' అంటున్నారు.

ఈ ఊళ్లో వున్న చిన్నాచితకా జనానికి ఏ బాధొచ్చినా ఏ నెప్పొచ్చినా తన సువేగా బండెనకా లెక్కించుకుని రామచంద్రపురంలో వున్న చెలికాని స్టాలిన్‌గారి హాస్పిటల్‌కి తీసుకెళ్లిపోతా రాత్రీపగలనక సేవలు చేస్తున్న హొటల్ రాజుకి, ఎవరూ అనుకోనంత గొప్ప పేరొచ్చేసింది వూళ్లో.

దాంతో అతని చుట్టూ మూగిపోయిన జనాలు ప్రెసిడెంటుగా పోటీ చెయ్యమని ఒకటే గొడవ.

పెద్దాళ్ల మీద పోటీ చెయ్యాలంటే అర్ధణాబిళ్ల లేదతని దగ్గర. వూళ్లో కూలీనాలీ చేసుకునే జనాలే అతనికి అండగా నిలిచేరు. వాళ్ల కూలీడబ్బులే పెట్టుబడిగా పెట్టేటప్పటికి పోటీచేసినా హోటలు రాజు మా గొప్ప మెజారిటీతో నెగ్గేసేడు.

హోటల్ రాజు అన్న అతని పేరు మానేసి కొవ్వూరి రాజగోపాల రెడ్డిగారు అంటా అసలు పేరుతో పిలుస్తున్నా రంతా.

ఎంతో మంచోడైన ఆ అందగాడు చింతా సుబ్బారెడ్డిగారికెన్ని కష్టాలో... భార్య అన్నగారి కొడుకు బుల్లెట్టు బండెక్కి కాకినాడెల్తా చోడవరం దగ్గర యాక్సి డెంటయ్యి దారుణంగా చనిపోయింది. పెద్ద కూతురికి చూపు మందగించింది, చిన్నకూతురు ఆత్మహత్య చేసు కుంది. ఇన్ని జరిగినా ఇన్ని బెంగలెట్టుకున్నా, దెబ్బయ్యే ళ్లొచ్చిన ఆ సుబ్బారెడ్డి ముఖంలో అందం ఏ మాత్రం తగ్గలేదు. అతని దరిదాపుల్లోకి రాడానికి చాలా బయ పడిపోతుంది ముసలితనం.

పేరిణి శివతాండవం చెయ్యడంలో విశ్వరూపం దాల్చినా కర్రి నాగేంద్రప్రసాదరెడ్డి నటరాజ రామకృష్ణ గారికి ప్రియశిష్యుడైపోయేడు.

ఆ వూరోడ్నయిన నేను మద్రాసులో ఆలాపన సిన్మా తీస్తా ఎస్వీ ఆనంద్ అనే ఆయన్ని డేన్స్ మేష్టర్‌గా పెట్టేనా సినిమాకి.

భానుప్రియకి క్లాసికల్ డ్యాన్స్ నేర్పించినా ఆనంద్ గారు నాట్యశాస్త్రంలో ఆరితేరినోడు. కూచిపూడి నృత్యాన్ని దోర్చి తాగేసినోడు.

ఆవేళ మద్రాస్‌లో ఎగ్మూర్ బాలాజీ థియేటర్లో ఆలాపన సినిమా డబ్బింగ్ జరుగుతుంటే నన్ను చూడ్డానికి అక్కడికొచ్చినా నాగేంద్రప్రసాదుకి ఆనంద్ మేష్టారికి ఒక తాళం విషయంలో మాటామాటా పెరిగింది. చాలాసేపు చర్చ. అరుపులూ కేకలూ...

పెద్ద గొడవలాగ మారింది.

చివరికి నాగేంద్రప్రసాదే నెగ్గేడు. ఆ డ్యాన్స్ బిట్‌లో వున్నది అతను చెప్పిన ఖండతాళమే.

ఒక క్లాసికల్ డ్యాన్సర్‌గా చాలా ఎత్తుకి ఎదగాల్సిన ఆ నాగేంద్రప్రసాదు తాగుడుకి బానిసైపోయి దారుణంగా చనిపోయేడు.

*

చాలాకాలం గడిచిపోయింది.

మిగిలిన ఆ కాలంనాటి ఒకటీ అరా జనం ఆవేళ నల్లమిల్లి రాజారెడ్డి గారింటి ముఖద్వారం ముందున్న గంగరావి చెట్టుకింద కూర్చునప్పుడు, “అయితే జరగబోయేది ముందే చెప్పేసినా ముసలితాత ఎవరై వుంటా రంటారు?” అన్నాడు నల్లమిల్లి చినకాపు.

ఎవరికి తోచిందాళ్లు అంటావుంటే అప్పుడే అక్కడికొచ్చిన కొవ్వూరి త్రినాధరెడ్డి, “ఇవ్వేళ అక్టోబరు పదిహేను. ఆనాడా ముసలాయన మన బ్రాహ్మణరెడ్డిగారి చావిట్లోకొచ్చిన రోజు,” అన్నాడు.

“మళ్లీ ఇవేళొస్తాడంటావా?” అన్నాడు చినకాపు.

“ఆయన రావడానికి ఈ పసలపూడిలో మనోళ్లు భజనెప్పుడో మానేసేరు గదా... అసలా మేడ వెనకాలున్న ఆ చావిడే పడగొట్టేసేరు గదా,” అని త్రినాధంటే, “ఔనౌను,” అన్నారంతా.

“అదిసరే, ఇంత చెప్పినా ముసలాయనవరై వుంటారు?” అంటా ఆయన డిగినా, చింతా క్రిష్ణగారితో, “ఇంత జరిగేకా కూడా ఇంకా ఇలా అడుగుతారేం టండీ... ఆనాటి ఆ ముసలితాత సాక్షాత్తూ షిరిడీనించొచ్చిన ఆ సాయిబాబా గారే,” అంటా అర్జంటు పనేదో పడ్డంతో ఇప్పుడే వస్తానంటా అక్కడ్నించెల్లి పోయేడా కొవ్వూరి త్రినాధరెడ్డి.



మనవడు బ్రాహ్మణరెడ్డిగారు


— COLLEGE ADMISSIONS COUNSELING

## Insider Knowledge. Exceptional Results.

An experienced educational consultant and former US diplomat and visa officer, Todd Pierce has a record of helping clients find and get into the schools where they belong. He has visited over 60 universities in North America, Asia, and Europe and worked with students applying for undergraduate study, graduate/professional school, and various fellowships.

Head to my website to schedule a complimentary 20-minute consultation.

Admissions Counseling | Financial Aid | Essay Coaching | Career Advice



Todd Pierce

- Former U.S. Visa Officer
- Immigration Rules Expert
- US · Canada · International
- Stanford BA · Yale MA

PIERCE ADMISSIONS

pierceadmissions.com

❖ ఎ. జగన్నాథశర్మ

# హాయ్! ఘోష్! శోష్!!

శ్రీకాళహస్తీశ్వరా! ఇతరుల వంశ గౌరవాలను ప్రస్తుతించటం, ఇతరులకు ఊడిగం చేయటం, అబద్ధాలాడటం, చాడీలు చెప్పటం, హింసకు పాల్పడటం, మాయమాటలు చెప్పటం... ఇవన్నీ ఇతరుల డబ్బు ఆశించేగదా? ఇన్ని అవస్థలూ పడి సంపాదిస్తే, ఆ డబ్బు మన దగ్గర ఎన్నాళ్లుంటుందని? ప్రశ్నించాడు కవి ధూర్జటి. ఉండదని చెప్పక చెప్పాడు. ఉండని ఆ డబ్బును దాచడం వేస్టాతి వేస్టంటంటాడు రచయిత బిల్ పెర్కిన్స్.

ఏ అవినీతి అధికారిని కదిపినా, ఏ రాజకీయ నాయకుడ్ని కదిపినా, కాంట్రాక్టర్, ఇంజినీర్, లాయర్, డాక్టర్, యాక్టర్... ఎవరిని కదిపినా అంతా... అందరూ కోటీశ్వరులే! ఈ కోటీశ్వరుల కోసమే బిల్ పెర్కిన్స్ 'డై విత్ జీరో' అనే పుస్తకాన్ని రాశాడు.

(పేదోళ్ల పుస్తకాలు వేరు, పెద్దోళ్ల పుస్తకాలు వేరన్నది ఈ పుస్తకం చదివితే 'వీజీ'గా గ్రహించగలరు. అది వేరేసంగతి)

డబ్బు దాచడం కాదు, జీవితంలో ప్రతి అనుభవాన్నీ దాచుకోండి! అదే అసలైన విజయం అన్నది టుకీగా ఈ పుస్తక సారాంశం. పెట్టుబడి పెట్టండి! పొదుపు చేయండి అన్నదానికి ఈ పుస్తకం పూర్తిగా విరుద్ధం. చనిపోయేనాటికి మీ బ్యాంక్ బ్యాలన్స్‌ను జీరో చేసుకోండి అన్నది దీని సిద్ధాంతం. డబ్బు సంపాదన అనుభవాలకోసంగాని, జీవితాంతం డబ్బు సంపాదిస్తూ దాన్ని అనుభవించకుండా వృద్ధాప్యాన్ని కౌగలించుకోవడం పెను నేరం అన్నది ఈ రచయిత వాదన.

అనుభవాల కూడిక జీవితం. అనుభవాలిచ్చే మెమరీ డివిడెండ్లు డబ్బుకంటే గొప్పవి. జీవితాంతం ఆనందాన్నిచ్చేవి అవే! అందుకని మీ డబ్బుని అనుభవాలలో పెట్టుబడి పెట్టండి.

నానా కష్టాలూ పడి సంపాదించిన సొమ్ముని మీ ఆనందం కోసం ఖర్చు చేసుకోకుండా దాచి ఉంచి, ముసలితనం ముంచుకొచ్చి చనిపోతే... డబ్బు కోసం మీరు పడ్డ కష్టమూ, శ్రమా, సమయమూ...అన్నీ వృథా అయినట్టే కదా?

ఇరవై ఏళ్ల వయసులో చేయగలిగిన సాహసాలు, డెబ్బయి ఏళ్ల వయసులో డబ్బు ఉన్నా చేయలేరు. ఏ వయసులో ఆనందాలూ, అనుభవాలూ ఆ వయసులోనే పొందాలి.

యుక్తవయసులో సమయం, ఆరోగ్యం ఉంటాయి. డబ్బు ఉండదు. నడి వయసులో డబ్బు, ఆరోగ్యం ఉంటాయి. సమయం ఉండదు. ముసలి వయసులో డబ్బు, సమయం ఉంటాయి. ఆరోగ్యం ఉండదు.

ఈ మూడింటా సమతౌల్యం సాధించడమే జీవిత పాఠం. వయసు పెరిగేకొద్దీ ఆరోగ్యం సన్నగిల్లుతుంది. శక్తీ, ఉత్సాహమూ ఉండవు. అవి ఉన్నప్పుడే అనుభవాల కోసం పరగుదీయాలి.

డబ్బును పొదుపు చేయడం తప్పు కాదు. అనవసరమైన భయాలతో దానిని అనుభవించకుండా దాచిపెట్టడమే పెద్ద పొరపాటంటాడు పెర్కిన్స్.

ఈ అభిప్రాయాన్ని మన ఈశావాస్యోపనిషత్తు ఎన్నడో ఘోషించింది.

*ఈశావాస్యమిదగ్ం సర్వం యత్కించ జగత్యాం జగత్!*

*తేన త్యక్తేన భుంజీథాః మా గృధః కస్యస్విద్ధనమ్!!*

ఈ సృష్టిలో కదిలేదీ, కదలనిదీ... ఏ వస్తువు అయినా, ఏ ప్రాణి అయినా అంతా ఈశ్వర స్వరూపమే! ప్రతి అణువులోనూ ఆ పరమాత్ముడు నిండి ఉన్నాడు. ఈ సత్యాన్ని తెలుసుకుని, ప్రపంచంలోని భోగాలను




త్యాగబుద్ధితో అనుభవించాలి. దేనిపట్లా మితిమీరిన మోహాన్నీ, 'ఇది నాది' అనే మమకారాన్నీ పెంచుకో కూడదు. ఇతరుల డబ్బుకు ఆశపడకూడదు. ఎందు కంటే... ఈ ప్రపంచంలో ఏదీ శాశ్వతం కాదు. ఏ ధనమూ ఎవరికీ సొంతంకాదు.

ఇందులో కనీకనిపించని సందేశాలు రెండు ఉన్నాయి. అవి ఏమిటంటే... ఈ సృష్టి నుంచి మనకు ఎంత కావాలో అంతే తీసుకోవాలి. మిగిలినది సమాజానికి లేదంటే... ప్రకృతికీ విడచి పెట్టాలి. దాచడం కన్నా పంచడంలోనే ఆనందం ఉన్నదన్నది ఓ సందేశం. ఇక రెండోది ఏమిటంటే... పిసినారితనాన్ని వదులుకోవాలి. పరుల డబ్బుకోసం ఆశపడకూడదు. ఉన్నదానితో సంతృప్తి చెందాలన్నది.

భర్తృహరి దీన్నే నొక్కి వక్కాణించాడు.

*దానం భోగో నాశస్తిస్రో గతయో భవంతి విత్తస్య!*
*యో న దదాతి న భుంక్తే తస్య తృతీయా*
*గతిర్భవతి*

సంపాదించిన సొమ్ముకి మూడంటే మూడే మార్గాలు ఉన్నాయి.

ఒకటి: దానం. ఇది ఉత్తమోత్తమమయిన మార్గం.

రెండు: అనుభవించడం. ఇది మధ్యమమార్గం.

మూడు: నాశనం. డబ్బంతా వృథాగా పోవడం. పరుల పాలవడం. ఇది అధమమార్గం.

సంపాదించిన డబ్బుని దానం చేయకుండా, తాననుభవించకుండా, దాచిపెట్టడమే పనిగా పెట్టుకుంటే... ఆ వ్యక్తి డబ్బు ఖచ్చితంగా నాశనం అవుతుంది. అంటే దొంగల పాలవడమో, దొరల పాలవడమో జరుగుతుంది.

డై విత్ జీరో తత్త్వానికి ఈ శ్లోకం సరిగ్గా సరిపోతుంది. సంపాదించింది అనుభవించకుండా చనిపోతే పడ్డ శ్రమ వృథా అయినట్టేకదా?

ఇదంతా డబ్బున్నవారి ఫిలాసఫీ. అవసరానికి మించిన డబ్బుండి, దానిని అనుభవించకుండా దాచి పెట్టిన వారికోసమే 'డై విత్ జీరో' పుస్తకం. ఈ పుస్తకాన్ని కార్పొరేట్, ఐటీరంగం ఉద్యోగులు విపరీతంగా చదివారు. వారికంటే అధికంగా అప్పర్ క్లాస్ (బాగా డబ్బున్న) వారు చదివారు.

'రిచ్ హ్యాబిట్స్' అని ఓ పుస్తకం ఉంది. దాని రచయిత థామస్ కోర్లీ. ఆయన అధ్యయనం ప్రకారం... ప్రపంచంలో 88 శాతం మంది ధనికులు రోజుకి కనీసం 30 నిమిషాలపాటు పుస్తకాలు చదువుతారు. ఎక్కువగా నాన్ ఫిక్షన్నే చదువుతారంతా. ఉదాహరణకి: సంవత్సరానికి 50 పుస్తకాలు పైబడే బిల్ గేట్స్ చదువుతారట! అలాగే వారెన్ బఫెట్ రోజుకి కనీసం 500 పేజీలు చదువుతారట!

ఏతావాతా తేలింది ఏమిటంటే... దేవుడికి డబ్బు విలువ తెలియదు. తెలిస్తే అవసరం లేనివారికి డబ్బు ఇవ్వక, అవసరమైన వారికే డబ్బు ఇచ్చేవాడు. డబ్బు సిక్త్ సెన్స్ లాంటిది భగవాన్! అది లేకపోతే మిగిలిన పంచేంద్రియాలూ పనిచెయ్యవు. డబ్బును మించిన సెంటు లేదయ్యా! అది దగ్గర ఉంటే ఎలాంటి దుర్వాసనైనా పోతుంది.

నన్ను భక్తితో ఆరాధించు! నీ కష్టాల్ని పోగొడతానంటావు. ఎన్ని భక్తిగీతాలు పాడి, ఏం లాభం? ఇంటద్దె కట్టావా? కనీసం కరెంటుబిల్లయినా కట్టావా? లేదు. మా మధ్యతరగతి అంతా నీ కథలూ, నీ కబుర్లే చదువుకోవాలి. డబ్బున్నవారు మాత్రం నీ ఊసెత్తరు. నీ గురించి చదవరు. వారు చదివే పుస్తకాలు వేరు. వారి ఫిలాసఫీ వేరు!

కథ



# క్షమ

* శ్రీసుధ మోదుగు

"నీకెందుకు ఈ ప్రపంచం మీద ఇంత కోపం?"

ఈ ప్రశ్న నాకు నేను ఎన్నిసార్లు వేసుకున్నానో గుర్తులేదు. దాన్ని నాలో గుర్తుపట్టి ఈ ప్రశ్న అడిగిన వాళ్లు కూడా ఎక్కడా తారసపడలేదు.



ఈరోజు ఇక్కడకి జమైకా నుంచి తిరిగొచ్చాక అమ్మ అడిగిన మొదటి ప్రశ్న: "నువ్వు ప్రపంచాన్ని క్షమించావా?" అని.

దీనికి సమాధానం నా దగ్గర ఉందో లేదో తెలియదు కానీ, ఆసర్ గుర్తొచ్చాడు.

*

సెయింట్ పీటర్ ప్రైమరీ స్కూల్, కింగ్స్‌టన్, డౌన్‌టౌన్, జమైకా, అప్‌టౌన్లో ఉండేవాళ్లు అడుగు పెట్టడానికి కూడా భయపడే ప్రదేశం అది. క్రిమినల్స్, గ్యాంగ్‌స్టర్స్ మాత్రమే కాదు, అక్కడ పేదరికం కూడా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఆ స్కూల్లో చాలామంది పిల్లలకు తల్లులు మాత్రమే ఉంటారు. తల్లి తన బాయ్ ఫ్రెండ్‌తో కలిసి ఉంటే, ఆ పిల్లలు ఆమెతోనే ఉంటారు. ఇంకొన్నిసార్లు పిల్లలు అమ్మమ్మల దగ్గర ఉంటారు. ఒక్కొక్కరి పరిస్థితి ఒక్కో రకం.

మా కంపెనీ చేసే పనిలో భాగంగా మా టీమ్‌తో ఆ స్కూల్‌కి వెళ్లేదాన్ని. అక్కడ పిల్లల తల్లితండ్రులకు, ఆ స్కూల్‌లో ఉండే టీచర్లకు అనేక అంశాల మీద వర్క్షాప్స్ నిర్వహిస్తుంటాం. వాటిలో పిల్లలకు పోషక ఆహారం గురించేకాక, కుటుంబ వాతావరణం ఎలా ఉండాలో కూడా చెప్పేవాళ్లం.

అక్కడి పిల్లల్ని చూస్తే ఆశ్చర్యంగా ఉండేది. వాళ్లకి ఏమీ బాధల్లేనట్లు, అసలు ఈ ప్రపంచంలోనే వాళ్లను మించిన స్వేచ్ఛాజీవులు లేనట్లు అరుస్తారు, నవ్వుతారు, పరిగెడతారు. ఆ స్కూలుకెవరైనా కొత్తవారు వస్తే అక్కడి పిల్లల్లో ఉత్సాహం, వారి కళ్లలో లీలగా కదలాడే ఆశ!

కొంతమంది పిల్లలు కొద్దిగా చొరవ చేసి.. "చాక్లెట్ ఇస్తావా? బిస్కెట్ ఇస్తావా?" అని అడిగేవాళ్లు.

అక్కడి పిల్లలకు చదవడం, రాయడం కూడా రాదని, మాట వినరని పిల్లల మీద టీచర్స్ చేసే కంప్లయింట్స్‌కైతే అక్కడ కొదువేం ఉండదు. చాలావరకు వాటిని పక్కకు పిలిచి చెబుతుంటారు. నేరుగా చెప్పే వాళ్లు చాలా తక్కువ. కానీ సారా టీచర్ మాత్రం ప్రత్యేకంగా అనిపించేది. ఆమె చాలా ఓర్పుగా, ప్రశాంతంగా ఉండేది. పిల్లల మీద ఆ టీచర్ ప్రేమ చూస్తుంటే, 'పోనీ, ప్రపంచాన్ని మనం ఇలాగే గాఢంగా ప్రేమిద్దాం,' అనిపించేది.

స్కూల్లో ఉన్న పిల్లలందరి పేర్లు, వారి తల్లితండ్రుల వివరాలు అన్నీ ఆమె టిప్స్ పైనే ఉంటాయి.

మేము ఎప్పుడు వర్క్ షాప్‌కు వచ్చినా, సారా చేతిలో పెద్ద లిస్ట్‌తో ఎదురుచూస్తూ ఉంటుంది.

ఒకసారి వర్క్‌షాప్‌లో మరియం అనే పేరెంట్ గొడవ గొడవ చేసింది.

"మీరు వచ్చి మమ్మల్నెందుకు పిలుస్తున్నారు? ఇంతింతసేపు ఇక్కడ కూర్చోబెట్టి మా టైమ్ వేస్ట్ చేయ బాకండి. మా పిల్లలకు పోషకాహారం ఇవ్వదలచుకుంటే ఇవ్వండి. వాళ్లని మీరే పెంచాలనుకుంటే పెంచుకోండి. కానీ వాళ్లకు మా ఇళ్ల గురించి, కుటుంబాల గురించి చెప్పకండి. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ డబ్బుల కోసం నటించకండి. అయినా ఈ కలర్ స్కిన్ వాళ్లని నమ్మ కూడదు," అంటూ.

ఆమె నోరేమీ దాచుకోలేదు. తిట్టినతిట్టు తిట్ట కుండా తిట్టింది. ఆమె ధాటికి అందరం భయపడ్డాం.

ఆమెను కంట్రోల్ చేయడం సారా వల్ల తప్ప ఇంకెవరి వల్లా కాలేదు.

సారా ఆమెను సముదాయించి, బయటకు పంపే దాకా అందరం బిగుసుకుపోయాం.



*శ్రీసుధ మోదుగు కింగ్ స్టన్, జమైకాలో మెడికల్ ఫీల్డ్ లో వర్క్ చేస్తున్నారు. స్వగ్రామం రెంటచింతల, పల్నాడు జిల్లా. అమోహం, విహారి, గొంగళి పురుగుల సామ్రాజ్యం కవితా సంకలనాలు, రెక్కలపిల్ల, డిస్టోపియ, జాగృతస్వప్నం కథా సంకలనాలు , అంతర్హిత నవల ప్రచురించారు.*

మా టీమ్‌లో ఉన్న ఆరుమందిలో ఇద్దరు మాత్రమే జమైకన్స్. మిగతా నలుగురం వివిధ దేశాల నుంచి ఉద్యోగ నిమిత్తం ఇక్కడికి వచ్చినవాళ్లం. మా ప్రాజెక్ట్ లీడర్ జెరోమ్ ఒక ఇటాలియన్. కంపెనీలో సీనియర్ ఉద్యోగి.

ఆ సాయంత్రం జరిగిన రివ్యూ మీటింగ్‌లో జరోమ్, “నాకు ఆమెవి అరుపుల్లా వినపడట్లేదు, ఆక్రోశంలా ఉన్నాయి. తరతరాలుగా పేదరికం, వివక్ష అనుభవించిన మాటలవి,” అని అన్నాడు.

నాకు నవ్వొచ్చింది.

“సరైన కుటుంబం ఏర్పరచుకోలేక, పేదరికం, వివక్షని కారణం చేయడం ఏంటి?” అన్నా.

“మనమే ఆ స్థితిలో ఉంటే తప్ప ఆమె మనకి నిజంగా అర్థం కాదు,” అన్నాడు.

ఈ గొడవ మొదటి వర్క్‌షాప్‌లోనే జరిగింది. ఆ తర్వాత మరియం కనిపించలేదు.

నాకు ఇలాంటి మనుషుల మీద సానుభూతిగాని, దయగాని ఉండదు. వారి స్థితికి వారే కారణం అని అనుకుంటాను.

*

కంపెనీ కోసం సిన్సియర్‌గా పని చేస్తాననే పేరు ఉండటం వలన రెండో వర్క్‌షాప్ పూర్తయ్యాక ఈ స్కూలు ప్రాజెక్ట్‌ను జరోమ్ పూర్తిగా నాకు అప్పగించాడు. లోపల గర్వంగా అనిపించింది.

అప్పటి నుంచి రెగ్యులర్‌గా స్కూలుకు రావడం, అడ్మినిస్ట్రేషన్‌తో మాట్లాడటం, ప్రాజెక్ట్ నిర్వహణకు సంబంధించిన లెక్కలు చూసుకోవడం మొదలుపెట్టాను. వర్క్‌షాప్ కండక్ట్ చేయడం, లోకల్ కమ్యూనిటీని మొబైల్ చేయడం మిగతావాళ్లు చూసుకునేవారు. ఈ క్రమంలో నాకు సారాతో పరిచయం మరింత బలంగా మారింది.

ఒకటి రెండుసార్లు సారా, “మాలి, నువ్వు పేరెంట్స్‌ను, పిల్లలను కలుస్తూ ఉంటే వారి స్థితిగతులు



అర్థం అవుతాయి. అది ఈ ప్రాజెక్టుకు హెల్ప్ అవుతుంది," అని చెప్పేది.

నేను చిన్న నవ్వుతో తప్పించుకొనేదాన్ని.

నిజానికి వీళ్లు బాగుపడతారనే నమ్మకం నాకు లేదు. అంతకుమించి ఆసక్తి కూడా లేదు. నాకు ముఖ్యమైంది కంపెనీకి మంచి ప్రాజెక్ట్ ఇచ్చి, క్రెడిబిలిటీ పొందడం.

*

ఆ సంవత్సరం చివర్లో నేను ఆఫీస్ కూర్చున్న కాసేపటికే, సారా నుంచి ఫోన్.

"ఒకసారి అడ్మినిస్ట్రేషన్ దగ్గరకు వస్తావా!" అని.

ఎంతో అత్యవసరమైతే తప్ప సారా అలా పిలవదని నాకు తెలుసు.

బయట పోలీస్ కారు ఉంది. పోలీసులు ప్రిన్సిపాల్ రూంలో ఉన్నారు. పక్కన బెంచ్ మీద తొమ్మిదో పదో సంవత్సరాల వయసున్న ఒక అబ్బాయి స్కూల్ డ్రెస్‌లో నిశ్చలంగా కూర్చొని ఉన్నాడు. ఎప్పుడో ఒకటి రెండుసార్లు చూసిన గుర్తు.

అంతలో సారా నన్ను వెతుక్కుంటూ వచ్చింది.

"మాలి, నాకొక హెల్ప్ కావాలి. ప్లీజ్... నువ్వు కాదనకూడదు."

"ఏమయ్యింది?" అన్నా.

బయటకు తీసుకొచ్చి చెప్పడం మొదలుపెట్టింది.

"ఆ అబ్బాయి పేరు ఆసర్. వాళ్ల అమ్మను ఆమె బాయ్ ఫ్రెండ్ ఆసర్ ఎదుటే పొడిచి చంపి పారిపోయాడు. ఆసర్‌కి తండ్రెవరో తెలియదు. ఇప్పుడు తల్లి కూడా లేదు. గవర్నమెంట్ హోమ్‌కి తరలించాలంటే ఆ పిల్లవాడికి డాక్టర్ల సర్టిఫికెట్ కావాలట. ఆసర్‌ని నా రిక్వెస్ట్ మేరకు కొన్ని రోజులు నా దగ్గర ఉంచడానికి ఒప్పుకున్నారు. కానీ నేను రేపు ఊరికి వెళ్లాలి. వీకెండ్... నీకు తెలుసుకదా నా ఫాదర్ నాకోసం ఎదురుచూస్తూ ఉంటాడు. రెండు రోజులు ఆసర్‌ని నీతో ఉంచుకోగలవా?" తన గొంతులో అభ్యర్థన.

నేను ఉలిక్కిపడ్డాను. ఆలోచించడానికి టైం ఇవ్వలేదు సారా.



"ప్లీజ్" అంటోంది.

"ఆసర్ మంచి పిల్లవాడు. నీకు ఎలాంటి ఇబ్బంది కలగదు," అంది.

ఇదంతా అనవసరమైన బాదరబందీ అని తెలుసు. కానీ సారా ముఖం చూస్తే 'నో' చెప్పాలనిపించలేదు.

ఆసర్ వైపు చూశాను. నావైపు చూస్తున్నాడు. ఆసర్ ముఖంలో ఎలాంటి భావం కనపడట్లేదు.

పెద్ద కళ్లు, బడబాగ్ని దాచుకొని నిర్మలంగా ఉండటానికి ప్రయత్నిస్తున్నట్టు ఉన్నాయి.

'ఎక్కడినుంచి వచ్చింది ఈ పిల్లవాడికి ఇంత స్థితఃప్రజ్ఞత' అనిపించింది.

ఆసర్‌ను నా దగ్గర వదిలి వెళ్తూ, "నీ మేలు ఎప్పటికీ మర్చిపోలేను. మీరు ఇండియన్స్... గుడ్ పీపుల్" అంది సారా నవ్వుతూ.

నాకూ నవ్వొచ్చింది.

ఒక చిన్న పనికి మొత్తం ఇండియన్స్ మంచితనం నా భుజాలపై వేసింది.

మా టీమ్ లీడర్ జెరోమ్ మాత్రం అప్పుడప్పుడు, "ఇండియన్ పీపుల్ అంబిషియస్, సెల్ఫ్ సెంట్రిక్" అంటుండేవాడు.

"నేను సెల్ఫ్ సెంట్రిక్కే... కానీ ఇండియన్స్ కాదు" అంటాను.

*

అప్పటిదాకా గమనించలేదు. ఇంటికి వచ్చి ఇంతసేపైనా ఆసర్ ఒక్కమాట కూడా మాట్లాడలేదు. సారా ఇచ్చిన బట్టల బ్యాగును ఆసర్ ముందు పెట్టా. బట్టలు మార్చుకొని వచ్చి కూర్చున్నాడు, మాట్లాడే అవసరం లేకుండా. నూడుల్స్ చేసి ఇచ్చా. చాలా ఫాస్ట్‌గా తినేశాడు, ఎంతో ఆకలితో ఉన్నట్టు కనిపించాడు.

నాది చిన్న వన్ బెడ్‌రూమ్ అపార్ట్‌మెంట్. హాల్లో సోఫా పైన ఆసర్ పడుకోవడానికి ఏర్పాటుచేసి, నేను

బెడ్రూమ్‌లో పడుకున్నా. ఆసర్‌తో ఏదైనా మాట్లాడి అతడి కథ విని జాలి పడేంత అవసరం లేదు అనుకున్నా. 'ఇదంతా ఎందుకు?' అనే నా లోపలి ప్రశ్నకు 'సారా రెండు రోజులు ఉంచుకోమంది కాబట్టి!' అని సమాధాన మిచ్చుకున్నా.

చాలాసేపు నిద్ర పట్టలేదు. అర్ధరాత్రి మెలుకువ వచ్చింది. ఆసర్ సోఫాపైన నిద్రపోకుండా అలా కూర్చుని ఉన్నాడు. నేను ఆసర్ దగ్గరకి వెళ్ళి ఓదార్చలేదు. ఇప్పుడు ఎలాంటి బాధల్లోకి బంధాల్లోకి వెళ్ళకూడదు. దూరంగానే ఉండటం మంచిది అనిపించింది. ప్రతిదానికి కాలమే సమాధానం చెప్తుంది.

ఇల్లు గుర్తొచ్చింది. ఇంట్లోవాళ్లు గుర్తొచ్చారు. మనసుని ముక్కలు ముక్కలుగా చేసి వెళ్లిన చేతూ గుర్తొచ్చాడు. వీళ్లందరి నుండి పారిపోయి ఎంత దూరం వచ్చినా, ఇంకా ఇంకా వెంబడిస్తూనే ఉన్నట్లు అనిపించింది. అందరూ స్వార్థపరులే.

ఆరోజు రాత్రి నాకు నిద్ర దగ్గరకి రాలేదు.

*

రెండు రోజుల్లో తీసుకెళ్తానన్న సారా, తీసుకెళ్లలేక పోయింది. ఆమె తండ్రికి ఆరోగ్యం బాగా లేదట, ఆయన్ని వదిలి రాలేని పరిస్థితి.

వర్క్ ఫ్రం హోమ్ పెట్టుకొని ఇంట్లోనే పని చేస్తున్నా ఆసర్ కోసం.

ఆసర్ శుభ్రంగా ఉంటాడు ఎప్పుడూ. ప్రతి పనిలో సహాయం చేస్తాడు. ఎక్కువగా మాట్లాడడు. పుస్తకంలో బొమ్మలు వేస్తూ ఉంటాడు. వాడి పెద్ద పెదాలు, విశాలమైన కళ్లు ప్రత్యేకంగా కనిపిస్తాయి. ఆసర్ కోసం కలర్ పెన్సిల్స్, డ్రాయింగ్ బుక్ తెచ్చి ఇచ్చా. ఫుడ్ మాత్రం ఎప్పుడూ ఆకలితో ఉన్నట్టు ఫాస్ట్‌గా తినడం గమనించా.

ఒకరోజు చెప్పాను, "ఎందుకంత ఫాస్ట్‌గా తింటున్నావు, నెమ్మదిగా తిను," అని

"నేను తినాలంటే అందరూ తినేదాకా ఆగాలి. అంతదాకా ఆకలితో ఆగి... అవకాశం రాగానే త్వర త్వరగా తినడం అలవాటైంది."

'నువ్వెందుకు ఆగాలి' అని అడగలేకపోయాను.

"నువ్వు రాత్రుళ్లు సరిగా నిద్ర పోవట్లేదు," నా గొంతు నాకే చిత్రంగా ధ్వనించడం అర్థమవుతుంది.

"నాకు అలా అలవాటైంది. నా చెల్లి పుట్టిన దగ్గర నుంచి. నా చెల్లిని రాత్రి నేనే చూసుకోవాలి."

ఆ ఇంట్లో ఆసర్ స్థానం అర్థమైంది. నా ఇంట్లో నా స్థానం అదేకదా, ఎవ్వరికీ పట్టని నేను.

ఆసర్ని ఇంకేమీ అడగాలనిపించలేదు.

క్రమంగా నా వంటలో సహాయం చేయడం, ఇద్దరం కలసి తినడం అలవాటైంది.

సాయంత్రం బాల్కనీలో కూర్చుంటే, నా పక్కన ఆసర్ బొమ్మలేస్తూ కూర్చునేవాడు. ఆసర్ ఏమి గీస్తాడా అని అప్పుడప్పుడు చూస్తా. ఆ బొమ్మలు నాకు ఎప్పుడూ అర్థం కాలేదు. తన రంగుల్లో మొదట్లో ఊదారంగు, నల్లటి ఎర్రటి రంగులు కొట్టొచ్చినట్లు కనిపించేవి. పోను పోనూ రంగుల్లో మార్పు కనిపించింది. కొత్త రంగులు వచ్చి చేరుతున్నాయి. ఆ రంగులన్నీ వేము సాయంత్రాల్లో చూసే ఆకాశం నుండి నెమ్మదిగా వచ్చి ఆసర్ బొమ్మల్లోకి చేరుతున్నట్లుంది. చివరగా వేసిన బొమ్మలో కొత్త రంగుల మధ్యనుండి రెండు పక్షులు ఆకాశంలోకి ఎగురుతున్నట్లుగా అనిపించింది.

"అవేంటి ఆసర్... పక్షులేనా," అని అడిగా.

సిగ్గుపడుతూ డ్రాయింగ్ బుక్ పక్కకి పెట్టుకున్నాడు.

క్రమంగా 'మిస్ మా' అని పిలవడం మొదలు పెట్టాడు. 'అమ్మ'ను గౌరవిస్తూ పిలుస్తున్నట్టుగా ఉంది ఆ పిలుపు.

ఆసర్ ఉండటం అలవాటైంది. గమనింపునకు రానట్టే, సన్నటి వెలుగు... శాంతి... వస్తూంటాయి జీవితంలో అప్పుడప్పుడూ.

*

ఒకరోజు రాత్రి, "ఆసర్, మీ అమ్మ గుర్తుకు వస్తుందా?" అన్నా.

"లేదు" అన్నాడు.

ఈ దేశంలో పిల్లలు ఇలా పెరుగుతారా? చివరికి తల్లితో కూడా ఎటాచ్‌మెంట్ లేకుండా?

నాకు తెలీకుండానే, ఆసర్ వాడి అమ్మ కోసం

ఏడవాలని, దిగులుపడాలని ఎదురుచూస్తున్నట్టుంది. అది జరగకపోతే నాకు నచ్చట్లేదు. నాలో నాకే తెలీని ఒక శాడిస్ట్ ఉన్నట్టు అనిపించింది.

ఆసర్ ఫ్యామిలీ గురించి కొంచెం లోతుగా ఎంక్వైయిరీ చేశా.

ఆసర్ అమ్మ పేరు మరియం.

వర్క్‌షాప్‌లో నానా గొడవ చేసిన మరియం!

ఆమె అగ్రెసివ్ పర్సనాలిటీ, ఒక చంటిబిడ్డని చంకలో వేసుకొని, చిన్న డ్రెస్, వంటి నిండా అందమైన టాటూలు. నన్ను చూడగానే ఆమె కళ్లలో కనపడిన ద్వేషం గుర్తొచ్చింది. సారా చెప్పింది ఆమె చిన్న వెండర్ అని. ఆమె బాయ్ ఫ్రెండ్ గ్యాంగ్స్‌తో ఉంటాడని, ఆమెతో గొడవ పెట్టుకోడానికి భయపడతారని. అలాంటి మరియంకి ఆసర్ లాంటి కొడుకా? నమ్మబుద్ధి కాలేదు.

ఆసరికి ఒక అన్న, ఒక చెల్లెలు ఉన్నారు. అన్నకి బయోలాజికల్ తండ్రి ఉన్నాడు. ఈ గొడవ తరువాత అతను వాడ్ని తీసుకెళ్లాడు. చెల్లెలికి తండ్రి ఆమె తల్లినే పొడిచిన బాయ్ ఫ్రెండ్. ఆ బాయ్ ఫ్రెండ్ తరపు వాళ్లు వచ్చి తీసుకెళ్లారు. ఆసర్‌కి తండ్రి ఎవరో తెలీదని, ఆసర్ అమ్మ ఎవరికీ చెప్పలేదని తెలిసింది.

ఆసర్‌కి తండ్రి తెలీదా?

ఆ విషయం నన్ను లోపల్లోపల తొలిచేసింది. మరియం ఎందుకు చెప్పలేదు. మరియంకి నిజంగా తెలీదా అతడెవరో! లేక తెలిసినా అతన్ని విపరీతంగా ద్వేషించిందా? ఆసర్ తండ్రి ఎవరో చెప్పలేనంతగా మనసు విరిగిపోయిందా? అందుకే ఆసర్ స్థానం ఆ ఇంట్లో అలా. మరియం తన ద్వేషాన్ని ఆసర్‌పై చూపించి ఉంటుందా?

అప్పటిదాకా ఆసర్‌ను దేనిగురించి అడగటానికి సంకోచించానో, అది అడిగేశాను.

"ఆసర్, డు యు లవ్ యువర్ మామ్?"

"యెస్..."

చాలా షార్ప్‌గా వచ్చింది ఆన్సర్.

నేను తరువాత ప్రశ్న అడగడానికి ఇబ్బంది పడ్డాను.

"డిడ్ షీ టేక్ కేర్ ఆఫ్ యు వెల్?"

"ఐ యామ్ నాట్ కంఫర్టబుల్ టు టాక్ అబౌట్ మై మామ్."

వాడి జవాబు నాకు కోపం తెప్పించింది.

నాకు కోపం ఎందుకు వచ్చింది? బహుశా, నేను ఆసర్‌ను ఇంట్లోకి తీసుకొచ్చాననే ప్రైడ్‌తో వచ్చిందా? లేక నేను వాడిపై చూపుతున్న సానుభూతిని అర్థం చేసుకోవట్లేదనే ఉక్రోషంతో వచ్చిందా?

వాడిని ప్రశ్నించడానికి, వాడు నాకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు.

నాకు సడన్‌గా చిరాకు కలిగింది.

'అసలు వీళ్లేమి మనుషుల్రా బాబు! ఇంత చీప్‌గా ముగ్గురు పిల్లలను ముగ్గురితో కన్న మనిషి గురించి నాకెందుకు? సారా తీసుకెళ్లకపోతే, స్కూల్ దగ్గరికి వదిలేసి రావాలి' అనుకున్నా.

రెండు రోజుల తరువాత పోలీసుల నుంచి కాల్ వచ్చింది. ఆసర్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేయాలని. సోషల్ వర్కర్ రెడీగా ఉందని, గార్డియన్‌గా నేను కానీ సారా కానీ ఉంటే సరిపోతుందని ఇన్ఫర్మేషన్ ఇచ్చారు.

ఇదే ఆసర్‌కి నేను చేయబోయే ఆఖరి సహాయం అనుకున్నా.

"ఆసర్, కాప్స్ నీ స్టేట్‌మెంట్ రికార్డ్ చేయాలనుకుంటున్నారు. రేపు పోలీస్ స్టేషన్‌కి వెళ్లాలి" అన్నా.

ఆసర్ ఏమీ మాట్లాడలేదు.

పొద్దున్నే ఆసర్‌ను తీసుకుని పోలీస్ స్టేషన్‌కి వెళ్లా. వాళ్లు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు.

ఆసర్ అమ్మ, ఆమె బాయ్ ఫ్రెండ్ డెవాన్ గొడవ పడ్డారని, మొదట తన అమ్మే అతడిని చాకుతో పొడవబోయిందని, ఆ పెనుగులాటలో అనుకోకుండా తన అమ్మకే చాకు గుచ్చుకుందని చెప్పాడు. డెవాన్ తనను కానీ, తన అమ్మను కానీ ఎప్పుడూ కొట్టలేదని, వాళ్లు అడిగిన ఒక ప్రశ్నకి సమాధానంగా చెప్పాడు.

నాకు ఆసర్ నిజం చెప్పినట్టు అనిపించలేదు.

డాక్యుమెంట్స్ రెడీ అయ్యాయని, రెండు రోజుల్లో ఆసర్‌ను హోమ్‌కి తీసుకెళ్తామని సోషల్ వర్కర్ చెప్పారు.

ఇంటికి వచ్చాక ఆసర్ ముభావంగా ఉన్నాడా అని చూసా.

ఆసర్ ఏమీ జరగనట్టు కనిపించడంతో అసలు తనలోపల ఏమి జరుగుతుందో అర్థం కాలేదు.

"నువ్వు స్టేట్‌మెంట్‌లో చెప్పిందంతా నిజమేనా?"

ఆసర్ ఏమీ మాట్లాడలేదు.

"భయపడ్డవా?"

"లేదు.... నా సిస్టర్ ఫాదర్‌ని కూడా పోగొట్టుకోవడం ఇష్టం లేదు. డెవాన్ చెడ్డ వ్యక్తి కాదు."

తొమ్మిదేళ్ల ఆసర్ ఎలా ఆలోచిస్తున్నాడు?

డెవాన్‌ను క్షమించాడా?

ఒళ్లు జలదరించింది ఒక్కసారి.

"నీకు తెలుసుగా, రెండు రోజుల్లో నువ్వు హోమ్‌కి వెళ్లాలి."

'తెలుసు' అన్నట్లు తలూపాడు.

సారాకు ఫోన్ చేసి జరిగినదంతా చెప్పా.

"ఎలాగైనా ప్రయత్నించి, ఆసర్‌కి గార్డియన్‌గా ఉండి బయటకు తెస్తా" అని చెప్పింది.

"రేపు వెళ్తాడు" అన్నా.

రాత్రి నిద్ర పట్టలేదు.

అర్ధరాత్రి లేచి బయటకి వచ్చా.

ఆసర్ సోఫాపైన కూర్చొని ఉన్నాడు. వచ్చిన మొదటిరోజులానే కూర్చొని ఉన్నాడు.

"ఆసర్, నిద్రపో. ఆర్ యు ఓకే?"

"నిద్ర రావట్లేదు."

"ఐ యామ్ సారీ" అన్నా.

ఆసర్ విశాలమైన కళ్లల్లో సన్నటి నీటి పొర. వెళ్లి పక్కన కూర్చొని, తలపై చేయి వేశా.

ఒక్కసారిగా భుజం పై వాలిపోయాడు. ఆసర్ కన్నీళ్లతో నా టీ షర్ట్ తడిచిపోయింది. అది ఎంత ఉగ్గ పట్టుకున్న దుఃఖమో! అలా ఎంతసేపు ఉన్నాడో.

ఆసర్ అలాగే నిద్రపోయాడు నా ఒడిలో. అప్పుడప్పుడు నిద్రలో ఉలిక్కిపడుతున్నాడు. వాడిని పొదివి పట్టుకుని అలాగే కూర్చున్నా. ఆసర్ నా చేయిని గట్టిగా పట్టుకున్నాడు.

ఆ రాత్రి... ప్రపంచాన్ని క్షమించానా నేను? ❀





శ్రీ అట్లూరి & జలపతి

# వివాదం లేదా పరాజయం - ఇక వీళ్లతో ఏంటి ఉపయోగం?

ఒకపవిడు దక్షిణాది సినిమా అంటే ప్రాంతీయ సినిమా. బాలీవుడ్ అంటే దేశవ్యాప్తంగా ఎక్కువ గుర్తింపు ఉన్న హిందీ సినిమా. కానీ *బాహుబలి*, కేజీఎఫ్, ఆర్ఆర్ఆర్ వంటి సినిమాల విజయాలతో ఈ గీత చెరిగిపోయింది. దక్షిణాది కథలు దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకోవడం మొదలైంది. దీంతో దక్షిణాది సినిమాలను ఉత్తరాది ప్రేక్షకులకు మరింత దగ్గర చేయాలనే ఉద్దేశంతో బాలీవుడ్‌కు చెందిన కథానాయికలను తీసుకోవడం ఒక ఆనవాయితీగా మారింది. పెద్ద హీరోల సరసన బాలీవుడ్ భామను పెట్టడం వల్ల హిందీ ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతుందని, ప్రచారం సులభమవుతుందని, సినిమాకు దేశవ్యాప్తంగా గిరాకీ పెరుగుతుందని నిర్మాతలు భావిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు ఆ లెక్కలు తారుమారవుతున్నాయా? బాలీవుడ్ నుంచి తీసుకొచ్చిన కథానాయికలు సినిమాకు అదనపు ఆదాయాన్ని, అదనపు ప్రేక్షకులను తీసుకురావడంలో విఫలమవుతున్నారా? పైపెచ్చు వివాదాలు కూడా సృష్టిస్తున్నారా? వరుసగా జరుగుతున్న పరిణామాలు ఈ ప్రశ్నలను బలంగా తెరపైకి తెస్తున్నాయి.

కియారా అద్వానీ విషయమే తీసుకుంటే ఈ చర్చ మరింత ఆసక్తికరంగా మారుతుంది. గేమ్ ఛేంజర్‌లో రామ్‌చరణ్ సరసన నటించింది కియారా. విడుదలకు ముందు సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. దర్శకుడు శంకర్, రామ్‌చరణ్, కియారా అద్వానీ కలయిక కావడంతో దేశవ్యాప్తంగా భారీ సినిమా అవుతుందని భావించారు. ముఖ్యంగా కియారాను తీసుకోవడం వల్ల హిందీ ప్రేక్షకుల్లో సినిమాపై ఆసక్తి పెరుగుతుందని అంచనా వేశారు. కానీ భారీ వ్యయంతో తెరకెక్కిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆడలేదు. కథ, కథనం, దర్శకత్వం విషయంలో వచ్చిన విమర్శ



లతోపాటు భారీగా పెట్టిన డబ్బుకు తగ్గ వసూళ్లు రాకపోవడం నిర్మాతలకు పెద్ద సమస్యగా మారింది. కియారా ఉండటం వల్ల హిందీ మార్కెట్‌లో ప్రత్యేకంగా ఎంత అదనపు ఆదాయం వచ్చిందో కూడా స్పష్టంగా కనిపించలేదు.

ఆ తర్వాత కియారా *వార్-2*లో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ వంటి పెద్ద కథానాయకులతో కలిసి కనిపించింది. ఇది హిందీతోపాటు దక్షిణాది ప్రేక్షకులను లక్ష్యంగా చేసుకున్న భారీ చిత్రం. ఇలాంటి సినిమాలో కియారా ఉండటం వల్ల దేశవ్యాప్తంగా ఆకర్షణ పెరుగుతుందని భావించారు. కానీ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. తాజాగా యష్ కథానాయకుడిగా నటించిన *టాక్సిక్‌*లోనూ కియారా కీలక పాత్రలో కనిపించింది. ఈ సినిమాకు భారీ ఆరంభం లభించినప్పటికీ, తర్వాతి రోజుల్లో వసూళ్లలో తగ్గుదల కనిపించింది. ఇక్కడ కియారా వల్లే సినిమా ఫలితం ప్రభావితమైందని చెప్పడం సరైంది కాదు. కానీ వరుసగా భారీ దక్షిణాది చిత్రాల్లో నటిస్తున్నప్పటికీ, ఆమె పేరు



మాత్రమే అదనపు మార్కెట్‌ను సృష్టిస్తోందా అనే ప్రశ్న మాత్రం తప్పకుండా తలెత్తుతోంది. ఒకప్పుడు సినిమాల్లోకి బాలీవుడ్ కథానాయికను తీసుకుంటే, ఉత్తరాదిన ఆ సినిమాకు ఎర్ర తివాచీ పరిచినట్టే అనే గుర్తింపు ఉండేది. కానీ క్రమంగా ఇప్పుడా ఎర్ర తివాచీ మాయమవుతోంది.

జాన్వీ కపూర్ విషయానికే వస్తే, ఆమె దక్షిణాది చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టినప్పటి నుంచే ప్రత్యేకమైన ఆసక్తి ఏర్పడింది. శ్రీదేవి కుమార్తె కావడం, బాలీవుడ్‌లో ఇప్పటికే గుర్తింపు సంపాదించుకోవడం ఆమెకు అదనపు ఆకర్షణ. ఎన్టీఆర్‌తో కలిసి *దేవర*లో నటించిన ఆమెకు దక్షిణాదితో మంచి అనుబంధం ఏర్పడింది. ఆ తర్వాత రామ్‌చరణ్‌తో *పెద్ది*లో నటించింది. రామ్‌చరణ్ వంటి అగ్ర కథానాయకుడి సరసన జాన్వీ కనిపించడం వల్ల సినిమాకు హిందీ ప్రేక్షకుల్లో కూడా ఆసక్తి పెరుగుతుందని భావించారు. అయితే సినిమా ప్రచార కార్యక్రమాల విషయంలో ఆమె దూరంగా ఉండటం చర్చకు దారితీసింది. ఆమె పాత్రకు సంబంధించిన అంశాలపై కూడా అనేక ఊహాగానాలు వచ్చాయి. దీంతో సినిమాకు సంబంధించిన చర్చలో కథానాయిక పాత్ర కంటే ఆమె చుట్టూ ఏర్పడిన పరిస్థితులే ఎక్కువగా కనిపించాయి.

*పెద్ది* విడుదలైన తర్వాత జాన్వీ పాత్రపై మరో రకమైన చర్చ మొదలైంది. సినిమాలో ఆమెను చూపించిన తీరు, కొన్ని సన్నివేశాలు, ఆమె పాత్రకు ఇచ్చిన ప్రాధాన్యంపై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా మహిళా పాత్రను కథలో బలమైన భాగంగా చూపించకుండా కేవలం అందం, ప్రేమ, ఆకర్షణ చుట్టూ పరిమితం చేశారనే విమర్శలు వినిపించాయి. ఈ విమర్శలు సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. చివరకు దర్శకుడు బుచ్చిబాబు సానా కూడా కొన్ని విమర్శలను అంగీకరించాల్సి వచ్చింది. దీంతో జాన్వీని తీసుకోవడం వల్ల వచ్చిన ప్రచార ప్రయోజనం కంటే, ఆమె పాత్ర చుట్టూ ఏర్పడిన వివాదమే ఎక్కువగా కనిపించింది. ఒక నటిని దేశ

వ్యాప్తంగా గుర్తింపు కోసం తీసుకొచ్చినప్పుడు, ఆమె పాత్ర కూడా అదే స్థాయిలో బలంగా ఉండాలి. లేకపోతే ఆ నిర్ణయం తిరిగి సినిమాకే ప్రతికూలంగా మారే అవకాశం ఉందని పెద్ద పరిణామాలు చూపిస్తున్నాయి.

దీపికా పదుకోన్ విషయంలో పరిస్థితి మరింత భిన్నంగా ఉంది. ప్రభాస్ కథానాయకుడిగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న స్పిరిట్‌లో తొలుత దీపికా కథానాయికగా నటించాల్సి ఉంది. అయితే సినిమా మొదలయ్యేలోపే ఆమె ఆ ప్రాజెక్టు నుంచి తప్పుకుంది. ఆమెకు, చిత్రబృందానికి మధ్య పారితోషికం, పని సమయం, ఇతర ఒప్పంద అంశాలపై విభేదాలు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. ముఖ్యంగా రోజుకు ఎనిమిది గంటల పని విధానంపై ఆమె పట్టుదలగా ఉన్నట్లు ప్రచారం జరిగింది. దీంతోపాటు ఆమె లాభాల్లో వాటా కూడా డిమాండ్ చేసిన విషయాన్ని నిర్మాత ప్రణయ్ రెడ్డి తాజాగా బయటపెట్టారు.

ఈ వివాదం వల్ల సినిమా విడుదలకు ముందే 'స్పిరిట్'పై ఉత్తరాదిన ప్రతికూల వార్తలు పెరిగాయి. ఒకవైపు ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కలయికపై భారీ అంచనాలు ఉంటే, మరోవైపు దీపిక తప్పుకోవడం ఉత్తరాదిన చాలామందికి నచ్చలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో దీపిక స్థానంలో మరో కథానాయికను తీసుకున్నప్పటికీ... స్పిరిట్ సినిమాకు దీపిక పదుకోన్‌కు లింక్ పెడుతూ ఇప్పటికీ వార్తలు వస్తూనే ఉన్నాయి. దాదాపు అదే సమయంలో ఆమె కల్కి సినిమా నుంచి కూడా తప్పుకోవడం చాలామందిని ఆశ్చర్యపరచడంతోపాటు, సరికొత్త చర్చకు దారితీసింది. ఆమెను తీసుకోవడం వల్ల వచ్చిన ప్రచారానికి మించి ఆమె తప్పుకోవడమే పెద్ద చర్చగా మారింది.

శ్రద్ధా కపూర్ సాహోతో దక్షిణాది సినిమాల్లోకి అడుగుపెట్టినప్పుడు పరిస్థితి వేరుగా ఉంది. ప్రభాస్ *బాహుబలి* తర్వాత వస్తున్న సినిమా కావడంతో దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. హిందీ ప్రేక్షకులకు కూడా ప్రభాస్ పేరు బాగా పరిచయం కావడంతో శ్రద్ధాను కథానాయికగా తీసుకోవడం వల్ల ఉత్తరాది



ప్రేక్షకులతో అనుబంధం మరింత పెరుగుతుందని భావించారు. అయితే సినిమా విడుదలైన తర్వాత కథ, కథనం, యాక్షన్ సన్నివేశాలు, చిత్ర నిర్మాణం వంటి అంశాలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. భారీ వ్యయంతో తెరకెక్కిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో లాభాలను అందించలేకపోయిందనే అభిప్రాయం కూడా ఏర్పడింది. శ్రద్ధాకపూర్ పేరు సినిమాకు ప్రచారపరంగా ఉపయోగపడినా, ఆమె పేరు వల్ల ప్రత్యేకంగా ఎంతమంది ప్రేక్షకులు థియేటర్లకు వచ్చారో చెప్పడం మాత్రం కష్టం.

సాహో విషయంలో మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, సినిమాకు వచ్చిన ప్రారంభ వసూళ్లలో ప్రధానపాత్ర ప్రభాస్‌దే. *బాహుబలి* తర్వాత ఆయనకు ఏర్పడిన దేశవ్యాప్త గుర్తింపు సినిమాకు భారీ ప్రారంభాన్ని తెచ్చింది. అంటే హిందీ కథానాయికను తీసుకోవడం వల్లనే సినిమా ఉత్తరాదిలో అమ్ముడుపోయిందని చెప్పలేం. ప్రభాస్ ఇప్పటికే ఆ మార్కెట్‌లో బలమైన గుర్తింపు సంపాదించుకున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో బాలీవుడ్ కథానాయికను తీసుకోవడంవల్ల నిజంగా అదనంగా ఎంత మార్కెట్ వచ్చింది అనే ప్రశ్న మరింత ప్రాధాన్యం సంతరించుకుంటుంది. ఆమె స్థానంలో మరో భాషకు చెందిన కథానాయిక ఉన్నా సినిమాకు పెద్దగా తేడా వచ్చేదా అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం లేకపోవడం పాన్ ఇండియా కథానాయికల ఎంపికపై సందేహాలకు కారణమవుతోంది.

అనన్య పాండే నటించిన లైగర్ ఈ విషయంలో మరింత స్పష్టమైన ఉదాహరణగా నిలిచింది. విజయ్ దేవరకొండకు అప్పటికే దక్షిణాదిలో భారీ అభిమాన వర్గం ఉంది. అర్జున్ రెడ్డి తర్వాత ఆయన పేరు ఉత్తరాది ప్రేక్షకుల్లో కూడా బాగా పరిచయమైంది. అలాంటి సమయంలో అనన్య పాండేను కథానాయికగా తీసుకోవడం ద్వారా బాలీవుడ్ ప్రేక్షకులను కూడా ఆకర్షించవచ్చని చిత్రబృందం భావించింది. మైక్ టైసన్‌ను కూడా సినిమాలోకి తీసుకురావడం, దేశవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేయడం, హిందీ-తెలుగు ప్రేక్షకులను ఒకేసారి లక్ష్యంగా చేసుకోవడం వంటి ప్రయత్నాలు జరిగాయి. సినిమా విడుదలకు ముందు భారీ అంచనాలు ఏర్పడ్డాయి. కానీ విడుదల తర్వాత కథ, కథనం, నటన, దర్శకత్వం వంటి అంశాలపై వచ్చిన ప్రతికూల స్పందన సినిమాను తీవ్రంగా దెబ్బతీసింది.

లైగర్ మొదటిరోజున మంచి వసూళ్లు సాధించినప్పటికీ, ఆ తర్వాత ప్రేక్షకుల స్పందన బలహీనపడింది. దీనివల్ల సినిమా భారీ నష్టాన్ని ఎదుర్కొంది. ఇక్కడ కూడా అనన్య పాండేను మాత్రమే వైఫల్యానికి కారణంగా చూపడం సరైంది కాదు. సినిమా మొత్తం రూపకల్పనే ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. అయితే ఆమెను తీసుకోవడం వల్ల హిందీ మార్కెట్‌లో కలిసొచ్చిందేంటి... నిర్మాతకు ఏ మేరకు లబ్ధి చేకూరింది లాంటివి ప్రశ్నలుగానే మిగిలిపోయాయి. అంటే బాలీవుడ్ కథానాయికను తీసుకున్నా, ఆమె పేరు మాత్రమే సినిమాను హిందీ ప్రేక్షకులకు చేరువ చేయలేదనే వాదనకు లైగర్ ఒక ఉదాహరణగా నిలుస్తోంది.

కృతి సనన్ విషయానికి వస్తే ఆదిపురుష్ మరొక పెద్ద ఉదాహరణ. ప్రభాస్ రాముడిగా, కృతి సనన్ సీతగా నటించడం వల్ల ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ ఆసక్తి ఏర్పడింది. ముఖ్యంగా హిందీ ప్రేక్షకులకు కృతి సనన్ పరిచయం ఉండటం సినిమాకు ఉత్తరాదిలో మరింత చేరువ కల్పిస్తుందని భావించారు. అయితే సినిమా విడుదలైన తర్వాత ప్రధాన చర్చ కృతి గురించి కాకుండా చిత్రంలోని పాత్రల చిత్రీకరణ, సంభాషణలు వంటి అంశాల చుట్టూ తిరిగింది. రామాయణం వంటి సున్నితమైన ఇతిహాసాన్ని తెరకెక్కించే విషయంలో చిత్రబృందం తీసుకున్న నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో ప్రారంభంలో ఉన్న భారీ ఆసక్తి, మొదటిరోజే తేలిపోయింది. ఈ ప్రతికూల ప్రభావాన్ని ఉత్తరాదిన కృతి సనన్ క్రేజ్ సైతం అడ్డుకోలేకపోయింది. ఆదిపురుష్ మొదటి రోజుల్లో భారీ వసూళ్లు సాధించింది. కృతి సనన్ సీత పాత్రలో నటించడం వల్ల హిందీ మార్కెట్‌లో ఆసక్తి పెరిగిన మాట వాస్తవమే అయినా, ఆ ఆసక్తిని సినిమా నిలబెట్టుకోలేకపోయింది.



ఆలియా భట్ విషయంలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నం. ఆర్ఆర్ఆర్‌లో ఆమె సీత పాత్రలో నటించింది. ఆమె పాత్ర సినిమాలో చాలా పరిమితం. ఇది ఆమె అభిమానుల్ని నిరాశపరిచింది. ఫలితంగా తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆమె పాత్రను మరింత విస్తరించాల్సిందని కొందరు భావించారు. అస్సలు ప్రాధాన్యం లేని అలాంటి పాత్రల్లో అలియా భట్ నటించ

కుండా ఉండాల్సిందంటూ కథనాలు వచ్చాయి. అదే టైమ్‌లో దర్శకుడు రాజమౌళితో ఆమెకు విభేదాలు వచ్చాయనే ప్రచారం కూడా జరిగింది. అయితే ఈ ఊహాగానాలను ఆమె స్వయంగా ఖండించింది. ఇలా ఓవైపు వివాదాలు ముసురుకున్న వేళ, విడుదల తర్వాత ఆర్‌ఆర్‌ఆర్ ప్రచారంలో పూర్తిస్థాయిలో పాల్గొనలేక పోయింది అలియా భట్. ఇంకా చెప్పాలంటే, ఆమె ప్రచారానికి దూరమైంది.

ఈ ఉదాహరణలన్నింటినీ కలిపి చూస్తే ఒక విషయం స్పష్టంగా కనిపిస్తోంది. దక్షిణాది సినిమాల్లో బాలీవుడ్ కథానాయికలను తీసుకోవడం వల్ల ప్రచారం పెరగవచ్చు. ఉత్తరాది మాధ్యమాల్లో సినిమాకు ఎక్కువ ప్రాధాన్యం లభించవచ్చు. కథానాయికకు ఉన్న అభిమానులు సినిమాపై ఆసక్తి చూపవచ్చు. కానీ ఇవన్నీ నేరుగా థియేటర్ ఆదాయంగా మారుతాయనే హామీ లేదు. ప్రభాస్, యష్, రామ్‌చరణ్, అల్లు అర్జున్, ఎన్టీఆర్ వంటి కథానాయకులకు ఉత్తరాదిన మార్కెట్ ఏర్పడింది. వారి సినిమాలకు ప్రేక్షకులను తీసుకురావడానికి తప్పనిసరిగా బాలీవుడ్ కథానాయిక అవసరమనే పరిస్థితి ఇప్పుడు లేదు.

ఒకప్పుడు హిందీ ప్రేక్షకులకు దక్షిణాది సినిమా గురించి తెలియజేయడానికి బాలీవుడ్ కథానాయిక ఒక వారధిలా ఉపయోగపడేది. ఇప్పుడు ఆ వారధి అవసరం తగ్గిపోయింది. అందువల్ల కేవలం ఒక బాలీవుడ్ కథానాయికను తీసుకొచ్చి సినిమాకు దేశవ్యాప్త గుర్తింపు తీసుకురావాలనే పాత ఆలోచన ఇప్పుడు అంతగా పని చేయడం లేదు. ఆమెకు బలమైన పాత్ర ఇవ్వాలి. కథలో ఆమె పాత్రకు ప్రాధాన్యం ఉండాలి. ఆమెవల్ల నిజంగా కొత్త ప్రేక్షకులు వస్తారా అనే విషయాన్ని నిర్మాతలు ముందుగానే అంచనా వేయాలి. పైగా రష్మికలాంటి దక్షిణాది కథానాయికలు ఇప్పుడు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఉత్తరాది భామల్నే తీసుకోవాలనే వైఖరిని సరికాదు.



అంతిమంగా చూస్తే సమస్య బాలీవుడ్ కథానాయికలతో కాదు. వారిని ఎలాంటి ఉద్దేశంతో తీసుకుంటున్నారన్నదే అసలు సమస్య. కథకు అవసరం లేకపోయినా కేవలం ఉత్తరాది ప్రేక్షకులను ఆకర్షించాలనే ఉద్దేశంతో తీసుకొస్తే, ఆ నిర్ణయం సినిమాకు పెద్దగా ఉపయోగపడకపోవచ్చు. పైగా భారీ పారితోషికం, చిత్రీకరణకు సంబంధించిన అదనపు ఏర్పాట్లు, ప్రచార వ్యయం వంటి వాటితో నిర్మాణ వ్యయం మరింత పెరిగే అవకాశం ఉంటుంది. సినిమా విజయవంతమైతే ఈ ఖర్చు ఓకే, పరాజయం పాలైతే మాత్రం అదనంగా వివాదాలు కూడా కొనితెచ్చుకోవాల్సి వస్తుంది.

కియారా, జాన్వీ, దీపిక, శ్రద్ధా, అనన్య, కృతి, ఆలియా... వీరి ఉదాహరణలు చూస్తే ఒక విషయం మాత్రం స్పష్టమవుతోంది. కేవలం బాలీవుడ్ కథానాయికను జోడిస్తే ఓ సినిమాకు పాన్ ఇండియా ముద్ర పడదు. పాన్ ఇండియా ప్రేక్షకుడిని గెలుచుకోవాల్సింది పేరు కాదు, సినిమా.

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# TANA Member Benefits







## Car Rentals

enterprise | National

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates- Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:**
Corporate Account# 7901-4243-4
Upto 60% off

**Mattress Firm:** Corporate Account#13081634
Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928
10% Discount on All tires
Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956
15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634
15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246
15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285
25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM
Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776
Upto 30% off car parts and accessories
Tax Exempt